లింగారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నవతెలంగాణ- తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు చెందిన మోదుగు లింగారెడ్డి తండ్రి సోమిరెడ్డి మృతిచెందగా గురువారం ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కందాల శంకర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ ఉప్పలయ్య సైదులు కృష్ణారెడ్డి సురేందర్ రెడ్డి లింగమల్లు ముత్తయ్య తదితరులు ఉన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఉపేందర్

నవతెలంగాణ - ఆత్మకూరుఎస్



ఈ నెల 14,15 తేదీల్లో నల్గొండ లో జరిగిన డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం లో మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన సానబోయిన ఉపేందర్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల సమస్య లను గాలికి వదిలేశాయన్నారు. మొక్కుబడి గా పైకి ఉద్యోగాలు వేస్తున్నారని విమర్శించారు. యువకుల సమస్య ల పై పోరాటాలు చేస్తానని తెలిపారు.

గ్రామపంచాయతీ కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ -మోటకొండూర్



గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.10లక్షల ప్రమాదబీమా చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చూస్తు చేపట్టిన గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్ర గురువారం మోటకొండూరు మండల కేంద్రానికి చేరుకుంది. పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా సెంటర్లో కేక్ కట్ చేశారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ా బస్టాండ్ ఆవరణలో జరిగిన బహిరంగ సభ లో పాదయాత్ర రథసారథి , సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. లేబర్‌కోడ్‌ల వల్ల దీనివల్ల గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తింపజేయకుండా కుట్ర పన్నిందన్నారు. ఎంతో కాలం నుండి కనీస వేతనం ఇవ్వాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. కనీస వేతనం రూ.20వేల ఇవ్వాలని, జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 76 ఏళ్ల స్వతంత్రంలో నిర్లక్ష్యం నిరాదరణకు గురైన వారు పంచాయతీ కార్మికులే అన్నారు గ్రామపంచాయతీ సిబ్బందిలో అత్యధికలు దళితులు గిరిజనులు బలహీన వర్గాలకు చెందిన పేదలు పాలకులు మారిన వీరి బతుకులు నామ మాత్రపు వేతనాలు పెంచి రాష్ట్రప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది మెడకు ఉరితాడు బిగించారని వివిధ కేటగిరీలను రద్దు చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకొచ్చారని పర్మినెంట్ తో పాటు వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 సవరించి కారోబార్ బిల్ కలెక్టర్ కు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ఈ పాధయాత్రలో పాదయాత్ర బృందం సభ్యులు గ్యార పాండు చాగంటి వెంకటయ్య, పైళ్ల గణపతి రెడ్డి, తునికి మహేష్ ,వినోద్ కుమార్రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు సుధాకర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్ ,గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి పాండు, జిల్లా అధ్యక్షులు కల్లూరు మల్లేశం పొట్ట యాదమ్మ గోనంగి పరమేష్ ఆడెపు స్వామి బోగారం వీరస్వామి, గంధముల నరసింహ ,భువనగిరి వెంకటేష్ ,తిరుమలమ్మ, భాగ్య ఇస్తారు, రాములు, దయాకర్ ,సుదర్శన్, ఎల్లమ్మ లక్ష్మి ,బాలయ్య, మల్లేష్ ,అంజయ్య, పద్మ ,మణెమ్మ ,జాంగిర్ ,తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం 26000 ఇవ్వాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం

ఆలేరు రూరల్: ఉదయం లేచిన మొదలుకొని ఊరిలో ఉన్న చెత్త చెదారాన్ని తీసేసావ్ వారు అయినటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కల్లూరు మల్లేశం అన్నారు .గురువారం మండలంలోని ది లవ రిపూరు గ్రామంలో వారు మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్న కామ్రేడ్ లకు ముందుగా ధన్యవాదాలు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు నిర్ణీత పని గంటలు నిర్ణయించాలని కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులు పేదవారు కావడంత వారికి ఏమైనా ప్రమాదం జరిగితే డబ్బులు పెట్టలేదు కాబట్టి మేడిక్ లైవ్ అందుబాటులో ఉంచి మెడికల్ కు సంబంధించిన డబ్బులు ప్రభుత్వం అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు స్వామి, సంఘీ రాజు ,చెక్క దశరథ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, స్థలాలివ్వాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల



అర్హులైన పేదలందరి ఇండ్లు, స్థలాలు, రేషన్ కార్డులు పింఛన్లు, పోడు భూములు పట్టాలివ్వాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయినా కానీ ఈ దేశంలో ఇప్పటికీ పేదలకు ఇండ్లు, ఇల్లు స్థలాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. అధికారులు పాలకులు అర్హులైన పేదవారందరినీ గుర్తించి వాళ్ళందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్స్, పోడు భూములు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు కానీ ఇప్పుడున్న పరిస్థితులలో ధరలకు అనుగుణంగా సుమారు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా దామరచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, నిరుపేద కుటుంబాలను గుర్తించి వెంటనే వారందరికీ కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వాళ్లందరి సమీకరించి దామరచర్ల మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బింగ్ మల్లేష్, పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్, సీనియర్ నాయకులు పాపానాయక్, సీఐటీయూ నాయకులు దయానంద్, సుభాని, రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి, ఎర్రనాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపి, గిరిజన సంఘం నాయకులు శ్రీను, ఆటోమొబైల్ నాయకులు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ బోధనలు మానవాళికి ఆచరణీయం

- మాతృ భాషను మరచిపోతే కన్న తల్లిని మరచిపోయినట్టే
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ- సూర్యాపేట



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బంజారా భవన్‌లో జరిగిన సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలు భోగ్ బండార్ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేవాలాల్ భోధనలను ప్రతిఒక్కరూ ఆచరించాలన్నారు. మానవ నాగరికత పరిణామక్రమంలో అనేక మార్పులు చెందుతూ వస్తుందని, కాలంతో పాటు భాష, వస్త్రధారణ, అలవాట్లు మారుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో ప్రజలు సన్మార్గంలో పయనించడానికి కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు నెలకొల్పారని మంత్రి అన్నారు. ఆంగ్ల భాష వ్యామోహంలో రేపటి తరానికి మాతృభాషను దూరం చేయవద్దని పేర్కొన్నారు. భాషను మరవిపోవడం అంటె కన్నతల్లిని, సంస్కృతిని మరచిపోవడమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో అన్ని ఆచార, సంప్రదాయాలకు సముచిత స్థానం లభిస్తుందని చెప్పారు.సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రములోని లంబాడి తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించిన ఘనత సిఎం కెసిఆర్ దే అన్నారు. లంబాడి తండాలు ఘర్షణ లేని వాతావరణంలో జీవించాలని, సంత్ సేవాలాల్ భోధనలు పాటించాలన్నారు. కోరికలే అనర్ధాలకు మూలం కాబట్టి చెడు ఆలోచనలు, కోరికలను మంటలలో దహింపచేయడమే భోగ్ బండార్ అని మంత్రి పేర్కొన్నారు.ఆర్డీవో రాజేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ రాంచందర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, చివ్వెంల జెడ్పిటిసి సంజీవ్ నాయక్, ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, ఎంపీటీసీ సభ్యురాలు లూనావత్ శాంతాబాయి పండు నాయక్, రిటైర్డ్ డిటిడిఓ లూనావత్ పాండు నాయక్, బిక్షం నాయక్, బాబు నాయక్, ఉద్యోగ సంఘం నాయకులు మోతిలాల్ నాయక్, భద్రు నాయక్, ధారసింగ్ నాయక్, పాండు నాయక్, వెంకన్న నాయక్, బాలు నాయక్, రాజేష్ నాయక్, కౌన్సిలర్ లు పలువురు లంబాడీ గిరిజన ప్రముఖులు, రాజకీయ, ఉద్యోగ, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఘన స్వాగతం



నవతెలంగాణ-సూర్యాపేట

పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మోకాళ్ళ ఆపరేషన్ అనంతరం తొలిసారిగా గురువారం పట్టణానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.చాలా రోజుల తర్వాత ఆయన రావడంతో స్థానిక సెవెన్ ఆర్ హెూటల్ వద్ద భారీగా కార్యకర్తలు తరలి వచ్చారు. బారి గజమాలలతో,బొకేలతో, పుష్పగుచ్చలతో సత్కరించారు. అనంతరం ఆయన పట్టణంలోని పలు పంక్షన్ హల్ లో జరిగిన వివాహ శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక రెడ్ హౌజ్ కు చేరుకొని దామోదర్ రెడ్డి ఆరోగ్య బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. దామన్న రాక తో నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

తెల్లారిన కూలి బతుకులు...

- ఉపాధి కోసమని వెళ్లిన మహిళలు అనంత లోకానికి
- దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఘోర రోడ్డు ప్రమాదం
- నలుగురు మహిళలు మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు
- మృతులు ఒకే గ్రామానికి చెందినవారే
- దేవలమ్మ నాగారం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు



నవతెలంగాణ- చౌటుప్పల్‌రూరల్

రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారిది. తెల్లవారుజామునే నిద్రలేచి ఇంటి పనులు ముగించుకున్న మహిళలు, ఉపాధి కోసం కంపెనీకి బయలుదేరారు. పొట్టకూటి కోసం మహిళలు ఆటోలో వెళుతుండగా అతి వేగంగా వచ్చిన బస్సు ఆటోను ఢీకొనగా అందులో ప్రయాణిస్తున్న మహిళలు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మరో మహిళ తనువు చాలించింది. ఈ హృదయవిషాదకరమైన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో గురువారం ఉదయం జరిగింది. మృతుల్లో నలుగురు మహిళలు, క్షతగాత్రులు ఒకే గ్రామం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందినవారు కావడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి ఇలా... దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన మహిళలు గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఉన్న తేజస్వీ ఫుడ్ ఇండస్ట్రీస్ (పచ్చళ్ళ కంపెనీ) లో



కూలి పనులకు వెళ్తుంటారు. రోజువారిలో భాగంగా గురువారం ఉదయం దేవలమ్మ నాగారం గ్రామం నుండి ఏడుగురు మహిళలు ఆటోలో బయలుదేరారు. ఆటోలో వెళ్తూ కష్టసుఖాలు చెప్పుకుంటున్న మహిళలు మరో నిమిషంలో కంపెనీలోకి చేరుకుంటున్న సమయంలో బస్సు ప్రమాదానికి గురయ్యారు. కంపెనీకి 100 మీటర్ల దూరంలో ఉన్న ఓ కూడలి వద్ద అదే కంపెనీకి చెందిన బస్సు అతివేగంగా వస్తూ మహిళలు ప్రయాణిస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. సుమారు 30 మీటర్ల వరకు ఆటోను లాక్కెళ్ళింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలు వరకాంతం అనసూయ (55), చిలువేరు ధనలక్ష్మి (35), డాకోజు నాగలక్ష్మీ (28) లు అక్కడికక్కడే తీవ్ర గాయాలైన దేవరపల్లి శిరీష (30) ను చికిత్స కోసం తరలిస్తుండగా మరణించింది.ఆటో డ్రైవర్ కొండ వెంకటేష్,ఇతని భార్య కావ్య, కురుమిద్ద యమునా, కోయగూర అఖిల లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఇందులో కురిమిద్ద యమునా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. చికిత్స కోసం యశోద హాస్పిటల్ కు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

- మృతులంతా భూమిలేని పేదలే....

ఈ ఘటనలో మృతి చెందిన మృతులంతా దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన వారే. వీరిలో ఎవరికి



ఎకరంకుమించి భూములు లేవు. అందరిదీ దీనగాధే.

- ఉన్నది ఎకరం భూమి...చెరువులో మునిగింది..

పెద్ద వయసు వచ్చిన కాయ కష్టం చేయనిది కడుపులోకి ముద్ద దిగిన పరిస్థితి వరకాంతం అనసూయది. భర్త రామ్ రెడ్డి వృద్ధాప్యంతో ఉన్నారు. వీరికి ముగ్గురు కూతుర్లు. అందరి పెళ్లిళ్ల చేశారు . కొడుకు కు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఉన్న ఎకరం భూమి చెరువులో మునిగిపోయింది. దీంతో చేసేదేమీ లేక కూలి పనులకు వెళ్తూ జీవనం గడుపుతున్నారు. కుటుంబాన్ని కాయ కష్టం చేస్తూ కూతుర్ల పెళ్లిళ్ల చేసిన కుటుంబ పెద్దదిక్కు అనసూయ మరణించడంతో కుటుంబంలో విషాదంలో ఉంది

- భర్తకి చేదోడుగా..... కూలి పనికి

తాత ముత్తాతలు సంపాదించిన భూమి లేదు. ఇనాం భూమి ఉంది. వ్యవసాయానికి యోగ్యం కాకపోవడంతో చేతి వృత్తులైన వృత్తిని చేస్తున్నారు భర్త రమేష్. భర్త కష్టాన్ని అర్థం చేసుకున్న భార్యగా భర్త సంపాదనకు తోడుగా కూలి పనులకు వెళ్తుంది డాకోజీ నాగలక్ష్మి. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబం గడవాలన్నా, పిల్లలను చదివించాలన్న రోజు పనికి వెళ్లక తప్పదు. పిల్లల ఆలన పాలన చూసుకునే తల్లి ప్రమాదంలో మృతి చెందడంతో పసి హృదయాలు విలపిస్తున్నాయి.

- బిడ్డ చనిపోయిన విషాదం నుండి కోల్కోక ముందే.....

గ్రామంలో ఎలక్ట్రిషన్ వర్క్ చేరుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న శేఖర్ రెడ్డి - శిరీష దంపతుల కూతురు ఏడాది కిందట మరణించింది. ఆ ఘటన నుండి తీరుకోకముందే భార్య శిరీష ఆటో ప్రమాదంలో మరణించడం తీవ్ర కలకలం సృష్టిస్తుంది. రోజు కూలి చేస్తేనే గడుస్తున్న కుటుంబంలో ఆటో ప్రమాదం తీరని దిగ్భ్రాంతిని మిగిల్చింది. శిరీష కూతురు ఏడాది కిందట మరణించగా, కొడుకు ఉన్నాడు.

- బీద కుటుంబంతో.... కూలి పనులకు

చేతి వృత్తుల కునారిల్లిన ఈ కాలంలో గ్రామంలో ఉపాధి లేకపోవడంతో బోర్ బండి పై లేబర్గా పనిచేస్తున్న సిలువేరు బిక్షపతి. కుటుంబ పోషణ కోసం భర్త దూర ప్రాంతాలకు వెళ్లడానికి గమనించిన బిక్షపతి భార్య ధనలక్ష్మి తాను కూలి పనికి వెళ్లి భర్తకు తోడుగా నిలిచింది. ధనలక్ష్మి ఇండస్ట్రియల్ పార్కులోనీ కంపెనీలో రోజువారి కూలిగా పనిచేస్తుంది. వీరికి భూమి లేదు. కొడుకు, కూతురు ఉన్నారు. తల్లి మరణించడంతో దిక్కులేని వారిగా మిగిలిపోయారు.

ఇలా ఏ కుటుంబాన్ని కదిలించిన కడుబిదలే. పొట్టకూటి కోసం కూలి పనులకు వెళితే రోడ్డు ప్రమాదంలో మరణించడం వీరి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది.

- దేవలమ్మ నాగరంలో అలముకున్న విషాదఛాయలు..

మండలంలో ఏ గ్రామంలో కూడా ఒకేసారి ప్రమాదంలో ఎంతమంది చనిపోయిన సంఘటనలు అరుదు. ఇండస్ట్రియల్ పార్కులో ఆటో ప్రమాదంలో చనిపోయిన మృతులు, క్షతగాత్రులు అందరిదీ ఒకే గ్రామం. ప్రతిరోజు దేవలమ్మ నాగారం గ్రామం నుండి 12 మంది మహిళలు గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఉన్న తేజశ్రీ ఫుడ్ కంపెనీలో కూలి పనులకు వెళ్తుంటారు. గురువారం నలుగురు మహిళలు వెళ్లలేదు. ఆటోలో వెళుతున్న ఎనిమిది మందిలో నలుగురు మహిళలు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో



విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుల కుటుంబాలు కన్నీరు మిగిలింది. ఈ హృదయ విషాదకరమైన ఘటన జరగడం ప్రతి హృదయాన్ని కలచివేసింది. మృతుల కుటుంబాల శోకాలతో గ్రామం గుండె పగిలేలా విలపిస్తోంది.

- మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన...

గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులోనిన్ తేజ శ్రీ ఫుడ్ కంపెనీలో కూలి కోసం వచ్చిన కూలీలు రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని స్థానిక నాయకులు, గ్రామస్తులు కంపెనీ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు చికిత్స చేయించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు ఆందోళనలతో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చౌటుప్పల్ ఏసిపి ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు చేపట్టారు.

రాత్రి చలి...ఉదయం ఎండలు

- వణికిస్తున్న వాతావరణం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మూడు రోజులుగా వాతావరణం చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా ప్రజలు వణికిపోతున్నారు. ఫిబ్రవరి రెండో వారంలోనే రాత్రిపూట చలి, పగటిపూట ఎండలతో ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది వాతావరణంలో మార్పులు రావడంతో ప్రజలు అనారోగ్యాలపాలవుతున్నారు. రాత్రి వేళలో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం పగటి వేళలో ఉష్ణోగ్రతలు పెరగడం కారణంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో జలుబు, దగ్గు, జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. ఎండా కాలానికి మరో నెల సమయం ఉన్నప్పటికీ అప్పుడే ఎండలు విపరీతంగా వస్తుండంతో వామ్మో ఎండలు అని బాంబేలు ఎత్తుతున్నారు. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల దాహార్తి తీర్చుకునేందుకు శీతలపానియాల వైపు పరుగులు పెడుతున్నారు. సాయంత్రం 6 దాటితే మరుసటి రోజు ఉదయం ఎనిమిది గంటల వరకు చలి విపరీతంగా వీస్తుంది. ఒకపక్క చలి మరోపక్క ఎండలతో ప్రజలలు అల్లాడిపోతున్నారు.

గత నాలుగు రోజుల నుండి జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రతలు

తేది	కనిష్టం	గరిష్టం
ఈ నెల		
13న	18.4	35.0
14న	15.4	34.0
15న	15.8	33.0
16న	15.4	34.0

మహిళలు పురుషులతో సమానంగా అన్ని పోటీల్లోనూ పాల్గొనాలి

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో నిర్వహిస్తున్న క్రీడ పోటీలలో మహిళలు పురుషులతో సమానంగా అన్నిట్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు,సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం ఎం. అక్షయ, ద్వితీయ స్థానం సి హెచ్ దివ్యభవాని, తృతీయ స్థానం బి. శ్వేత లను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన వారిని నెడు ఎల్ బి స్టేడియం, హైదరాబాదు నందు జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపించడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు,జిల్లా యువజన క్రీడల అధికారి బి. వెంకట్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు జి కృపాకర్,నేషనల్ చెస్ ఆర్బిటర్ వై అనిల్ కుమార్, ఎల్ సతీష్ కుమార్,మహిళా చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని సరయి మిర్ అలం మసీదు వెనక భాగం మాంద్ర రోడ్‌లో డ్రెయినేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మతాలకతీతంగా పండగలు జరుపుకోవాలని ప్రశాంత వాతావరణంలో గడుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపీటీసీ దుబ్బాక పావని శ్రీధర్, కోఆప్షన్ నెంబర్ వాజిద్ షబ్బీర్, అలీ, యాసిన్ ఖాన్ పాల్గొన్నారు.

బెజ్జం సాయి సస్పెండ్ సరికాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా కార్యదర్శి బెజ్జం సాయిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సరికాదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి అన్నారు. గురువారం మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడుగా రెండు సార్లు ఎన్నికైన శంకర్ నాయక్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల గొడవ జరిగిన రోజు బెజ్జం సాయి స్థానికంగా లేనప్పటికి అతన్ని సస్పెండ్ చేయడం కుట్ర పూరితమేనన్నారు. తక్షణమే అతన్ని పార్టీలోకి తీసుకోవాలని కోరారు. కనీసం షో కాజు నోటీసు ఇవ్వకుండా డీసీసీ అధ్యక్షుడి ఏక పక్ష చర్యలపై రాష్ట్ర కమిటీకి పిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు బొప్పని నగేష్, తాళ్లపల్లి సురేష్, జోసెఫ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా...ప్రయివేట్ ఆస్పత్రులు...

- ఇరుకు గల్లీల్లో, బహుళ అంతస్తుల భవనాల్లో యథేచ్ఛగా ఏర్పాట్లు
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- ప్రమాదాలు జరిగితే రక్షణ చర్యలకు అవకాశం శూన్యం
- ప్రభుత్వ నిబంధనలు గాలికి
- వైద్యరంగంతో సంబంధం లేని వారూ నిర్వాహకులే
- ఎటు చూసినా డయాగ్నస్టిక్ సెంటర్లు, ఎక్స్‌రే యూనిట్లు
- రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహణ
- పట్టించుకోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు

నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీ కేంద్రాలలో ప్రయివేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తు గల్లీకో ఆస్పత్రి ఏర్పాటవుతోంది. ఇరుకిరుకు భవనాల్లో యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే చర్యలు చేపట్టే అవకాశమే కనిపించడం లేదు. మొత్తంగా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రోగుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేలు పిండుతున్నాయి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కొన్నిసార్లు ఆస్పత్రులకు నోటీసులు పంపుతున్నప్పటికీ స్పందన లేదని తెలుస్తోంది. నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లించి తమ జోలికి రాకుండా చూసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ జిల్లాతో పాటు పట్టణంలో కొంతకాలంగా ప్రయివేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. రోడ్లకిరువైపులానే కాకుండా, గల్లీల్లో సైతం కొలువుదీరుతున్నాయి. కొత్త ఆస్పత్రుల్లో ఎక్కువభాగం ఇరుకైన ప్రదేశాల్లో, చిన్న చిన్న భవనాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఆస్పత్రుల నిర్వహణకు అగ్నిమాపక శాఖ నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) తప్పకుండా ఉండాలి. సంబంధిత మున్సిపల్ అధికారుల ఆమోదం కూడా ఉండాలి. కానీ వీటిలో వేటికీ సంబంధిత శాఖల నుంచి ఎలాంటి ఎన్‌వోసీలు పొందకుండానే దర్జాగా నడుపుతున్నారు. ఆస్పత్రి ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి కూడా క్లియరెన్స్ ఉండాలి. పోలీసు శాఖ నుంచి కూడా అనుమతి పొంది ఉండాలి. కానీ ఇవేవీ ఉండడం లేదు. ఏదైనా ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే కనీసం ఫైరింజన్ వచ్చే అవకాశం లేదు. ఇతర రక్షణ చర్యలు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు.



మార్గదర్శకాలు...

ప్రయివేట్ ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. వైద్యశాఖ నిబంధనల ప్రకారం ప్రయివేటు ఆస్పత్రి ఏర్పాటుకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇందుకు గాను 5 నుంచి 20 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు రూ.750, అదే 50 పడకలపై అయితే రూ.7500, ఇంకా వంద పడకల వరకైతే రూ.10వేలు, 101 నుంచి 200 పడకల ఆస్పత్రికి రూ.15000, 200 పడకలకు రూ.35000 డీడీ తీసి కట్టాల్సి ఉంటుంది. 200 పడకల ఆస్పత్రిలో మల్టీస్పెషాలిటీ ఉండాలి. నిపుణులైన వైద్యులుండాలి. అన్ని రకాల పరీక్షలకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి. ఎంబీబీఎస్ డాక్టర్ల పేరుతో రిజిస్టర్ చేయాలి.

నిబంధనలు గాలికి...

ఆస్పత్రులను ప్రజలు నివసించే నివాసాలకు దూరంగా, అన్ని హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే గదులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుకురావడానికి, లేదా ఇతర ఆస్పత్రులకు తరలించడానికి విశాలమైన రోడ్లు కలిగిన చోట వీటిని నిర్మించాలి. అగ్నిప్రమాదాలు జరగకుండా అన్ని రక్షణ ఏర్పాట్లను ఏర్పాటు చేయాలి. ఒక వేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సకాలంలో, సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు, అలాగే మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శకటం సులువుగా లోపలికి వచ్చే మార్గం, ఆస్పత్రి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి. కానీ ఇవేవీ లేకుండానే నిర్వహిస్తున్నారు. రద్దీ ప్రాంతంలో ప్రధాన రోడ్ల పక్కన, కాలనీల్లో 300 చదరపు అడుగుల స్థలం దొరికితే చాలు.. అందులో నాలుగైదు అంతస్థుల భవనం నిర్మించి ఆస్పత్రులను తెరుస్తున్నారు. అద్దెకు దొరికినా సరే లీజు అగ్రిమెంట్ కుదుర్చుకొని ఏర్పాటు చేస్తున్నారు. చాలా ఆస్పత్రులను ప్రజల ఆవాసాల మధ్య ఏర్పాటు చేస్తుండడంతో దాని చుట్టు పక్కల నివసించే ప్రజలకు లేని రోగాలు అంటుకునే ప్రమాదం ఉంది.

పేరుకే స్పెషలిస్టులు...

కొత్తగా ఏర్పాటవుతున్న ఆస్పత్రుల్లో ఆయా జబ్బులకు చికిత్స అందించడానికి నిపుణులైన ఫలానా డాక్టర్లు ఉన్నారంటూ బోర్డులు తగిలిస్తున్నారు. అది పేరుకే.. అందులో ఎవరూ ఉండరు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనప్పుడు మాత్రం స్పెషలిస్టులను రపిస్తున్నారు. వారితో చికిత్స చేయిస్తున్నారు. స్పెషలిస్టులు అందుబాటులో లేనప్పుడు ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. ప్రయివేటు ఆస్పత్రుల ఏర్పాటు విషయంలో మరో విచిత్రమేమిటంటే.. వైద్య వృత్తిలో లేనివారు సైతం పెట్టుబడులు పెట్టి కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారు. తమకు అనుకూలమైన ఎంబీబీఎస్ డాక్టర్ల పేర్లు చూపి వారిపేరు మీద ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని రిజిస్టర్ కూడా చేయడం లేదు.

రోడ్లపైన జీవ వ్యర్థాలు...

ఆస్పత్రుల్లోని బయోవ్యర్థాలను పారవేసే విషయంలో కూడా వాటి నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. రోగుల చికిత్సలో వాడిన సిరంజీలు, ఇంజక్షన్ బుడ్లు, బ్యాండేజీలను బయట నిర్లక్ష్యంగా పారేస్తున్నారు. ఆస్పత్రులు, నర్సింగ్ హెూంలు బయో వ్యర్థాలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో నింపి బయట పెడితే వీటిని మున్సిపాలిటీ పారిశుద్య సిబ్బంది సాధారణ చెత్తతో కలిపి ట్రాక్టర్లలో తీసుకువెళ్లి డంపింగ్ యార్డుల్లో వదిలేస్తున్నారు. సాధారణంగా ఆస్పత్రి వ్యర్థాలను పారవేయడానికి బయోవేస్టేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. వీటిని సేకరించేందుకు ప్రత్యేకంగా ఉన్న సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలి. అవి ప్రత్యేక వాహనాల్లో బయోవ్యర్థాలను సేకరించి అత్యధిక ఉష్ణోగ్రత వద్ద దహనం చేస్తాయి. ఇందుకు ఆస్పత్రుల నుంచి ఫీజులు



వసూలు చేస్తాయి. ఈ ఫీజును తప్పించుకోవడానికి ప్రైవేటు ఆస్పత్రులు జీవ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తున్నాయి.

నామమాత్రంగా కమిటీ...

ప్రయివేట్ ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులను విచారించడానికి ఉన్న కమిటీ ఉన్నా లేనట్లే అనే చందంగా ఉంది. కలెక్టర్ చైర్మెన్‌గా, డీఎంహెచ్‌వో కన్వీనర్‌గా, సీపీ, అదనపు కలెక్టర్, ఐఎంఏ సభ్యులుగా ఉండే ఈ కమిటీ ప్రయివేటు ఆస్పత్రుల తీరుపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరిగినప్పుడు మాత్రమే ఈ కమిటీ స్పందిస్తోంది. తూతూ మంత్రంగా విచారణ జరుపుతుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

ఆస్పత్రుల లెక్క...

అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో ప్రయివేటు ఆస్పత్రులు, నర్సింగ్ హెూంలు, క్లినిక్‌లు, ఇతరత్రా కలుపుకొని దాదాపు మొత్తం 1500 ఉన్నాయి. వీటిలో 100 పైగా ఫిజియోథెరపీ సెంటర్లు, 220 డెంటల్ క్లినిక్‌లు, 310 క్లినిక్‌లు, సింగిల్ బెడ్ మొదలుకొని 320 పడకలు కలిగిన ఆస్పత్రులు 174 ఉన్నాయి. వీటితో పాటు 120 నర్సిం గ్ హెూంలు, 270 డయాగ్నస్టిక్ సెంటర్లు, 30 డయాబెటిక్ సెంటర్లు, 10 ఇమేజింగ్ సెంటర్లు కూడా ఉన్నాయి. ఇవి అధికారిక రిజిస్టర్ అయినవి. ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకుండా నడుస్తున్నవి వందల్లో ఉంటాయని వైద్యారోగ్య అధికారులే ఒప్పుకుంటున్నారు.

అనుమతి లేని ఆసుపత్రులను సీజ్ చేస్తాం

కొండలరావు(డీఎంహెచ్ఓ)



జిల్లాలో జిల్లా వైద్య శాఖ అనుమతి లేకుండా ఎవరైనాప్రయివేట్ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తే యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రైవేట్ ఆస్పత్రిలో జీవవేర్థాలు పారవేసే విషయంలో ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఆస్పత్రిపై కఠిన చర్యలు ఉంటాం. ప్రయివేట్ ఆస్పత్రులు నూతనంగా ఏర్పాటు చేసే యజమానులు విశాలమైన రోడ్లు, అన్ని అంగులు కలిగిన భవనాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇరుకు రోడ్లలో, ప్రజలు నివసించే ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేస్తే ఆస్పత్రి పర్మిషన్ రద్దు చేస్తాం.

నేడు సీపీఐ(ఎం) జిల్లా స్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నల్లగొండ జిల్లా స్థాయి విస్తృత సమావేశం శుక్రవారం పట్టణంలోని పెద్ద బండ ఎఫ్సీఐ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు అపార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లాలో స్థానికంగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు, జిల్లా, మండల కమిటీ సభ్యులు, సకాలం కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

'రైతులకు నష్టం కలిగించే ఫార్మా కంపెనీల అనుమతులను రద్దు చేయాలి'



నవతెలంగాణ-మునుగోడు

పచ్చని పంట పొలాల పై ఆధారపడి జీవనం కొనసాగించే రైతులకు నష్టం కలిగించే టీఎస్ ఐ పాస్ ద్వారా మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో సన్ లైట్ ఇంగ్రిడియంట్స్ ఫార్మా కంపెనీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అఖిలపక్షాల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాధర్నాలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి బండ శ్రీశైలం, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పున్న కైలాస్ నేత, చలమల కృష్ణారెడ్డి, ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి మాట్లాడారు. గాలి, నీరు, ప్రజలు జీవన విధానానికి విరుద్ధంగా వెలువడే రసాయనాల ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేసే వరకు పార్టీలకు అతీతంగా ఉద్యమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్మా కంపెనీ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, చాపల మారయ్య, అఖిల పక్ష నాయకులు మేకల ప్రదీప్ రెడ్డి, జాజుల అంజయ్యగౌడ్, పోలగోని సత్యం, పోలగోని సైదులు, జక్కలి శ్రీను, తాటికొండ సైదులు, మిర్యాల వెంకన్న, జనగాం రవి గౌడ్, గురిజ రామచంద్రం, సురిగి చలపతి, యాదవరెడ్డి, ఈసరి యాదయ్య, నకరకంటి యాదయ్య,వంటేపాక వెంకన్న, బొల్లురి నర్సింహ, తీర్పారి వెంకన్న, ఈదులకంటి కైలాష్, అనగంటి కృష్ణ, చెరుకు కృష్ణయ్య, జీడిమెట్ల రవీంద్రర్, బొజ్జ శ్రీను, జాజుల పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడికి నివారణా చర్యలు

- ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వేసవి సమీపిస్తున్న తరుణంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్‌శాఖ ఇంజనీర్‌లు, ఫిట్టర్, లైన్మెన్లతో మున్సిపల్ సమావేశ మందిరంలో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి నల్లగొండ పట్టణంలో నీటి సప్లై పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ల కెపాసిటీ ఆధారంగా నల్లగొండ పట్టణంలో రోజు విడిచి రోజు నీటిని సప్లై చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజు ఒక వ్యక్తికి 135 లీటర్ల నీటిని అందించాల్సి ఉండగా రెండు రోజులకోసారి 270 లీటర్లకు పైనే నిటిని అందిస్తున్నామని తెలిపారు. జనాభాను బట్టి ప్రతిరోజు 30 ఎమ్ఎల్‌డీ నీటిని డ్రా చేయాలని ఉన్నప్పటికీ 35ఎంఎల్‌డీ(3.50 కోట్లు) నీటిని డ్రా చేసి నల్లగొండ పట్టణంలోని సుమారు 40 వేలకు పైగా గృహాలకు నీటిని సప్లై చేస్తున్నామని వివరించారు. నీరు లేని ప్రాంతాలు, కొత్తగా వెలసిన కాలనీలు ఐదు శాతం ఉంటాయని అక్కడ నీటిని సప్లై చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పవర్ బోర్ లు 200 కు పైనే ఉన్నాయని, 400కు పైగా ఉన్న చేతిపంపులను వెంటనే రిపేర్ చేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్‌శాఖ ఈఈ రాములు, డీఈ వెంకన్న, ఏఈ దిలీప్, మున్సిపల్ శాఖ పిట్టర్లు, లైన్మెన్లు, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

26 నాటికి పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్/ సూర్యాపేట కలెక్టరేట్

ఈనెల 26 నాటికి పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పోడు భూములు ప్రభుత్వ జీఓల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి ఆడిగిని విషయాలపై జిల్లా కలెక్టర్ టీ.వినయ్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ


నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ పట్టణ ప్రాంతాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేసి పోర్టల్‌లో అప్లోడ్ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, డీఎఫ్ఓ రాం బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో 84 మంది పోడు లబ్దిదారులను జిల్లా స్థాయి కమిటీ ఆమోదించడమైనదని చీఫ్ సెక్రటరీకి కలెక్టర్ తెలిపారు. పట్టాదారు ఫోటోను ఇతర వివరాలను పోలీ గాన్ లో చెక్ చేసి పట్టా పాస్ పుస్తకాల ముద్రణకు పంపనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, డి.ఎఫ్.ఓ. సతీష్ , ఆర్.డి.ఓ. రాజేంద్ర కుమార్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం, డి ఆర్ డి ఓ కిరణ్ కుమార్, డిపిఓ జానయ్య, డి టి డబ్ల్యూ కే శంకర్, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సహ చట్టం పేరుతో బెదిరింపులు

- కావాలనే తమపై దాడులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



సహ చట్టం పేరుతో సరికొండ రిషికేశవరాజు బెదిరింపులకు పాల్పడుతున్నాడని, కావాలని గొడవపడి తమపై దాడులు చేస్తున్నాడని బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు ఐల వెంకన్న, సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి, దోరేపల్లి లింగయ్య, కుర్ర ప్రవీణ్ ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని రవీంద్ర నగర్ కాలనీలో సర్వేనెంబర్ 211లో శ్రీకాకుళ రాంబాబు నుంచి 2017లో ఐదు గుంటల భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. దీనికి సంబంధించిన అన్ని లింక్ డాక్యుమెంట్లు ఆధారాలు ఉన్నాయని, సరికొండ రిషికేశ్వర్ రాజు ఆ భూమి తనదంటూ అడ్డు వస్తున్నాడని చెప్పారు. ఈ విషయంపై కోర్టులో కేసు నడుస్తుందని వచ్చే నెలలో తీర్పు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మా దగ్గర అన్ని ఆధారాలు డాక్యుమెంట్ ఉండటం వల్ల మాకు అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం ఉండడంతో దానిని దృష్టిలో ఉంచుకొని సరికొండ రిషికేశవరాజు గొడవ సృష్టించి దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఆ స్థలంలో రూమ్ నిర్మించి ఇంటి నెంబరు సంపాదించి దానిద్వారా కోర్టుకు తప్పుదారి పట్టించాలని చూస్తున్నాడని దాన్ని అడ్డుకునుందేకు పోతే దాడులు చేసి గాయపరిచారని తెలిపారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

గెస్ట్ ఉద్యోగాలకు దరఖాస్తులు

నల్లగొండ కలెక్టరేట్ : నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలో గల గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో పార్ట్ టైంగా పొలిటికల్ సైన్స్, హిస్టరీ సబ్జెక్టులను ఆంగ్లంలో బోధించుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు గిరిజన గురుకులాల ఆర్సీఓ లక్ష్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండి పీహెచ్డీ, నెట్, సెట్‌లో ఉత్తీర్ణత సాధించిన మహిళ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ నందు దరఖాస్తు పారాన్ని పొంది జిరాక్స్ ప్రతులను జత చేసి ఈనెల 23 లోగా గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ నందు అందజేయాలని తెలిపారు. 25వ తేదీన ఉదయం 11 గంటలకు ఆర్ సీఓ కార్యాలయంలో డెమో, ఇంటర్వ్యూ ఉంటుందని పేర్కొన్నారు. ఒకే రకమైన సబ్జెక్టులో సమానమైన మార్కులు వచ్చిన అభ్యర్థులు ఉన్నట్లయితే గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

వైరల్ అవుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ వీడియో

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ అవినీతి ఆరోపణలపై ఓ వీడియో వైరల్ అవుతుంది. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు గ్రూపులలో సామాజిక మాధ్యమాలలో ఆ వీడియో చక్కర్లు కొడుతుంది. మిర్యాలగూడలోని వైన్ షాప్ సిండికేట్ యాజమాన్యం నుండి 5 లక్షల డిమాండ్ చేస్తున్నట్లు ఆ వీడియోలో ఉంది. ఓ ప్రజా ప్రతినిధికి నెలకు మామూలు ఇస్తారు... మాకెందుకు ఇవ్వరు అంటూ డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ప్రస్తావించిన మాటలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోపై కాంగ్రెస్‌లోని ఇరువర్గాల కార్యకర్తలు ఒకరిపై మరొకరు మెసేజ్లు పెట్టుకుంటూ చర్చకు దారి తీశారు. ఇటీవల కాంగ్రెస్‌లో ఇరువర్గాల కార్యకర్తలు ఘర్షణ పడి దాడులు చేసుకున్న సంఘటన కూడా ఉన్నాయి. అందులో భాగంగా వర్గానికి చెందిన ఇద్దరు ప్రజా ప్రతినిధులపై సస్పెషన్ వేటు వేయడంతో ఆ మరుసటి రోజే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్‌పై వీడియో వైరల్ కావడంతో పెద్ద చర్చ నడుస్తుంది. ఈ విషయంపై శంకర్ నాయక్ వివరణ కోరగా ఆ వీడియో ఇప్పటిది కాదని గత రెండు సంవత్సరాల క్రితం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రైతు భరోసా యాత్ర భాగంగా పార్టీ ఫండ్ అడిగినట్లు తెలిపారు. నాయకులకు రైతులకు భోజనాలు ఏర్పాటు కోసం పని అడిగినట్టు తెలిపారు.

హోరా హోరీగా మహిళల కబడ్డీ పోటీలు

- విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి : ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



మండలం లోని చింతపల్లి గ్రామంలో తెలంగాణ తొలి దళితకవి శివభక్తుడు దున్న ఇద్దాదాసు జయంతి ఆరాదనోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి మహిళల కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. గురువారం జరిగిన ఈ క్రీడాపోటీలకు ఎమ్మెల్సీ కోటిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోని మాట్లాడారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఫ్లడ్ లైట్ల వెలుతురులో మాట్ పై అంగరంగ వైభవంగా న్యూకిడ్స్ ఉన్నత పాఠశాల అబ్బాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ ఎస్‌కే. అబ్బాస్ సౌజన్యంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్తయ్య గౌరవ అధ్యక్షులు గర్లపాటి శేఖర్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో 18 రాష్ట్రాల జట్లు పాల్గొనగా క్రీడాకారులు గెలుపుకోసం తమ శక్తిని ఒడ్డుతున్నారు. గాయాల్ని సైతం లెక్కచేయకుండా గెలుపే లక్ష్యంగా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిసున్నారు. గురువారం తెలంగాణ కేరళ జట్ల మధ్య పోటీ ఉత్కంట భరితంగా జరిగింది. ఈ పోటీలో తెలంగాణ జట్టు రెండు పాయింట్లతో విజయం సాధించింది. తెలంగాణ జట్టులో అయేషా ముందుండి వియయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, ఎంపీటీసీ జ్యోతిక్రిష్ణ, ఉపసర్పంచ్ భారతి కొండలు, సీనియర్ క్రీడాకారులు పల్లెబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Ghatkesar Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, **Smt. Kuthadi Nagamani, W/o. Bhaskar, aged about 26 years, Occupation: House wife, R/o. H.No.7-94, Kondamadugu Village and Grampanchayat, Bibinagar Mandal, Yadadri-Bhongir District,** has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDUE OF PROPERTY:-** All that the Dismantle House bearing No.7-94/A (now in shape of Open Plot), in Gramakantam, admeasuring an area 140 square yards or its equivalent to 117.04 square meters, Situated at Kondamadugu Village and Grampanchayat, Bibinagar Revenue Mandal, SRO: Bibinagar, Yadadri-Bhongir District and bounded by:-North :House of K. Shivarani, South: G.P. Road, East House of Ch. Andalu, West G.P. Road, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్యాపేట నందు

OS.NO.313 OF 2020

మధ్యన:
వట్టికూటి లలిత భర్త: సంపత్,వయస్సు: 30, వృత్తి: గృహిణి, నివాసం: గాజులమల్కాపురం, మం॥ పెన్‌పహడ్, సూర్యాపేట జిల్లా. .....వాది

మరియు

బండి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి: వీరారెడ్డి,వయస్సు:25 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: H.No.1-7-171/A/8.60 ఫీట్ రోడ్, సూర్యాపేట జిల్లా. తెలంగాణ. .....ప్రతివాది

నోటీసు

పైన తెలిపిన కేసులో మీ హాజరు కొరకు వాయిదా తేది:31.03.2023 పై కోర్టు నందు కలదు.ఆ రోజు మీరు పై కోర్టు నందు ఉదయం 10.30 ని॥ల తదుపరి హాజరు కానీ యెడల కేసు పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
నాయిని రాంమనోహర్‌రావు
నాయిని అనిత, జి.జ్యోతి
అడ్వకేట్స్, సూర్యాపేట.
సెల్: 9848177097.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో

AS.No.1 OF 2020

Between:
తొండపు జగన్ మోహన్‌రావు ....అప్పిలెంటు

మరియు

కొల్లి శ్రీనివాసరావు .....రెస్పాండెంట్

To,
కొల్లి శ్రీనివాసరావు తండ్రి: వెంకటేశ్వర్‌రావు, వయస్సు:48 సంవత్సరములు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి.నెం.12-58/ఏ, శ్రీనివాస నగర్, కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా.

పై అప్పిలెంటు మీ పై పై అప్పీలును పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపిన అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున మీ హాజరు కొరకు పై కేసు తేది: 01.03.2023కు వాయిదా పడినది. కావున ఆ తేదిన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా కానీ లేక వకీలు ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై కేసు మీ పరోక్షంలో గౌరవ కోర్టు వారు తీర్పుచేయగలరు.

(గౌరవ కోర్టువారి అనుమతితో)

ఇట్లు
వి.వెంకటేశ్వరరావు
పి.రాధాకృష్ణ
అప్పిలెంటు తరపు న్యాయవాదులు
సూర్యాపేట,సెల్:9848202964.

గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా కోర్టు,సూర్యాపేట నందు

E.P NO 1 OF 2020
IN
O.S NO. 24 OF 2015

దిగువ:
1. కొమ్ము వెంకటలక్ష్మి, భర్త: వెంకటేశ్వర్లు, నివాసం: H.No. 4-65/1/A ఎదురుగా సి.సి రెడ్డి స్కూల్, ఖమ్మం క్రాస్ రోడ్, కోదాడ - 508206 సూర్యాపేట ..... డిక్రీహోల్డర్

మరియు

1. పనసా సైదమ్మ, భర్త: వెంకటేశ్వర్లు, నివాసం: O.H No.3-16 కలకోవ గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట
2. పనసా లక్ష్మి నారాయణ, కొడుకు: వెంకటేశ్వర్లు, నివాసం: O.H No. 3-16 కలకోవ గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట ..... జడ్జిమెంట్ డెటార్స్

వేలం ప్రకటన

ఇందుములంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా!

పైన పేర్కొనబడిన డిక్రీహోల్డర్ తనకు రావాల్సిన డిక్రీ బాపతు బాకీ రూ.27,02,913/-లు 6 వడ్డి శాతంతో @ సహ మరియు 2-2-2016 నుండి 6% వడ్డీతో సహ అగు మొత్తమునకు రాబట్టుకొనుటకు ఈ జడ్జిమెంట్ డెటార్స్‌కు చెందిన షెడ్యూలు ఆస్తులను వేలం వేయుటకు పై కోర్టు వారు **తేది: 13-3-2023** ఉ. గం॥ 10-30 ని॥లకు పై కోర్టు ఆవరణలో వేలం వేయుటకు నిర్ణయించినారు.

వేలం ఎక్కువ పాటపాడిన వారికి వేలం ఖరారు చేయబడును, వేలం పాట ఖరారు అయిన మొత్తంలో నాల్గొవవంతు రూపాయలు వెంటనే కోర్టు వారికి చెల్లించవలెను., మిగతా మూడువంతుల రూపాయలు మరియు స్టాంప్‌డ్యూటీ, వేలంపాట ఖరారు అయిన తేది నుండి 15 రోజులలో చెల్లించవలెను. కోర్టువారి నిభందనలకు లోబడి షరతుల ప్రకారం ఎవరైనా వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు ఆస్తీ వివరములు:

సూర్యాపేట జిల్లా, మునగాల మండల కలకోవ రెవెన్యూ పరిదిలోని వ్యవసాయ భూమి విస్తర్ణ: A-3-50 సర్వే నెం 257 2-ఎకరముల 28-సెంట్లు సర్వే నెం 258/2 మరియు ఎకరం 35 సెంట్లు సర్వే నెం 160/1 ఏకఖండముగా గల 7 ఎకరముల 13 సెంట్లు.

హద్దులు:
తూర్పు:- పనసా సైదులు వ్యవసాయ భూమి
పడమర:- అమరగాని హనుమయ్య భూమి
ఉత్తరం:- వాగు
దక్షిణం:- పనసా చిలమయ్య భూమి

1. డిక్రి హోల్డర్ విలువ: రూ.10,00,000
2. జడ్జిమెంట్ డెటార్ విలువ: నిల్
3. మార్కెట్ విలువ: రూ.11,81,250/-
4. కోర్టు వెయిలీఫ్ విలువ: రూ.1,78,25,000/-
5. వేలం పాట తేది. 13-3-2023

(కోర్టు వారి అనుమతితో)

NAYINI RAMMANOHAR RAO, B.Com. LL.B.
N. ANITHA, B.SC., LL.B.,
R. YADAGIRI, M.A.LLB.,
G. JYOTHI, MBA,LLB
SD. ASMA, MBA, LLB.,
ADVOCATES, SURYAPET.

డాక్యుమెంట్ పోయినది

జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి: ప్రతాప్‌రెడ్డి, వయస్సు:47 సం॥లు, వృత్తి: వ్యాపారం, పద్మానగర్, నల్లగొండ. నా యొక్క ప్లాట్ ఒరిజినల్ దాక్యుమెంట్ నెం.3265/1985 గలది తేది:15.02.2023న MDO కార్యాలయం నుండి రామగిరికి ఆటోలో ప్రయాణిస్తు ండగా బ్యాగ్ పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో సెల్: 9440107938 కు తెలియజేయగలరు.

సర్టిఫికేట్లు పోయినవి

సాలేంద్ర శ్రీశైలం తండ్రి: సర్వయ్య, గ్రామం చాడ మండలం మోటకొండూరుకు చెందిన టెన్త్ సర్టిఫికేట్లు చాడ నుండి భువనగిరికి బస్సులో ప్రయాణిస్తుండగా పడిపోయినవి. దొరికినవారు సెల్: 9640093292 నెంబర్‌కు తెలియజేయగలరు.

'కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన'

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కౌన్సిలర్ కోట మధు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రూపవతి, ధనమ్మ ఇందిరా, లింగమ్మ, బిందు, మధు, బొర్రా వంశీ, సత్యం, బంగారు, కరుణాకర్, వెంకట్రావు, వెంకన్న, సుధాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ -చివ్వేంల

ఈ నెల 6వ తారీఖున బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన పారేపల్లి మధు,(59) రోడ్డు ప్రమాదంలో గాయపడి యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో చికిత్స పొందుతూ గురువారం చనిపోవడం జరిగింది. పోస్టు మార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకురాగా పోస్టు మార్టం నిర్వహించి శవాన్ని అతని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై విష్ణుమూర్తి తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు అమ్మాయిలు కలరు.మృతిని అన్న సోమేశ్వర రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బండి(నాగేల్లి) యాదగిరి స్ఫూర్తితో యువత పోరాటం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ- నూతనకల్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బండి నాగెల్లి యాదగిరి పోరాట చరిత్రను యువత పూర్తిగా తీసుకొని సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఎంకేపల్లిలో బండి యాదగిరి స్థూపం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గురువారం మండలంలోని వెంకీపల్లి గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయస్వామి ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠాపన మహా ఉత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడడం వల్ల ప్రజల్లో ఎన్నో ఆశలు ఆకాంక్షలు నెలకొల్పాయని అవి సాధించేంతవరకు నేటి యువత ముందుండి పోరాడవలసిన అవసరం ఉన్నదని అన్నారు .తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టులు మొదటి నుండి ఈ త్వరలో భూస్వాముల ప్రజా వ్యతిరేక విధానాలకు ను వ్యతిరేకిస్తూ ప్రజల అభివృద్ధి కోసం పోరాదరని, నైజాం నవాబ్ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించారన్నారు. తెలంగాణ ఏర్పడి తర్వాత కూడా రాష్ట్రంలో కుటుంబ నియంత పాలన సాగుతుందని ఈ విధానాలను సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తుందిని అన్నారు. ఈ దేశంలోబీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి విషయాన్ని మతోన్మాదానికి మార్చి రాష్ట్రాన్ని రాజుల పాలనకు నెట్టాలని చూస్తున్నది రాష్ట్రానికి మతోన్మాదాన్ని దరిదాపుగా రాకుండా చూడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రజల ఆశలను ఆకాంక్షలను నెరవేర్చి నవతెలంగాణ నిర్మించి సమ సమాజాన్ని స్థాపించడం కోసం కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు కందాల శంకర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ ఉప్పలయ్య సైదులు కృష్ణారెడ్డి సురేందర్ రెడ్డి లింగమల్లు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకకు హాజరైన ఎంపీ కోమటిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన గంజి రామ్మూర్తి భవానిల కుమార్తె సింధు కీర్తన, జయ కిషోర్ల వివాహానికి గురువారం భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపెల్లి సీతారాములు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నేతలు చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , సీపీఐ(ఎం) నాయకులు జిట్ట నగేష్, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, గుడిపాటి లక్ష్మీ నరసయ్య, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కందటి రమేష్‌రెడ్డి, జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవాలయాలు సమైక్యతకు నిలయాలు

- బీఆర్ఎస్ హయంలోనే ఆలయాలకు పూర్వవైభవం
- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ- సూర్యపేటరూరల్



గ్రామ దేవాలయాలు సమైక్యతకు నిలయాలని, ఆధ్యాత్మికతతోనే గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని,బీఆర్ఎస్ ఆయంలోనే ఆలయాలకు పూర్వ వైభవమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు గురువారం సూర్యాపేట మండల పరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ సమేత కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు యాగశాలలో, హోమ కార్యక్రమంలో మంత్రని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పురాతన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దేవాలయ అభివృద్ధి లకు రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తుందని తెలిపారు.అన్ని మతాలకు సమన్యాయం, ఒక తెలంగాణ రాష్ట్రంలోనే లభిస్తుందని అన్నారు. మతాల కనుగుణంగా ప్రభుత్వమే పండగలను నిర్వహించడం అనేది, దేశంమొత్తంలో కల్లా,తెలంగాణలో మీనా ఎక్కడ లేదన్నారు. అనంతరం తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించి మేమెంటోతో సత్కరించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,డీసీఎంఎస్ చైర్మన్ ఒట్టే జానయ్య యాదవ్, ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి,జెడ్పిటిసి జీడి భిక్షం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండా లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షులు దండి రమేష్, వైస్ చైర్మన్ వెంకట నాగిరెడ్డి,కార్యదర్శి యనాల రాంరెడ్డి,కొంపెల్లి శ్రీనివాస్, సర్పంచ్ దండి సుగుణమ్మ ,ఎంపిటిసి కుంట్ల సరిత అనంతరెడ్డి, కుంట్ల వెంకట నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మిట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల కేంద్రంలోని కస్తూర్బా, ఆదర్శ పాఠశాల, వివిధ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వారి కనీస వేతనం పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి వాళ్ళ ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించలేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని, సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సంతోష్‌రెడ్డి, జానిపాషా, అమృత, రజియా, రమాదేవి, మధులత, ప్రమీల, సైదులు, శివ, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

'అన్ని దానాల్లో కెల్లా నేత్రదానం గొప్పది'

నవతెలంగాణ-కోదాడరూరల్

అన్ని దానాల కంటే నేత్రదానం గొప్పదని శ్రీ సాయిరాం ఉచిత నేత్ర దాన సేవా సమితి అధ్యక్షులు మల్లు సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణానికి చెందిన కోరుకుంట్ల కనకారెడ్డి గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు శ్రీ సాయిరాం ఉచిత నేత్ర దాన సేవా సమితికి తెలియజేయడంతో సికింద్రాబాద్‌కు చెందిన వాసవి ఐ బ్యాంకును సంప్రదించి కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రాలను సేకరించి సికింద్రాబాద్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాయల వెంకటేశ్వర్లు, కోరుకుంట్ల చంద్రశేఖర్ రెడ్డి, దశరథ రామిరెడ్డి భార్య శ్రావణి, కుమారుడు సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE I ADDL. DISTRICT JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI

O.S.NO. 220 OF 2022

BETWEEN:-

Mrs.Batch Swetha & Others ... Plaintiffs

AND

The Tahsildar, Ghatkesar Mandal, & Others ...Defendants

All Parties concerned ....Defendant No.5

Please take notice that the Plaintiffs filed the above said suit against you seeking a Judgment and decree to declare them as the legal heirs of Late Mrs. Batch Vedavathi, in respect of the following schedule of properties and the suit is posted on 15-3-2023 for your appearance.

SCHEDULE OF PROPERTY

All that the land of Ac. 1-00 in Sy.No. 97 and Ac. 0-20 gts in Sy.No. 114 i.e. total Ac. 1-20 gts, situated at Jala Village, Rajapet Mandal, Yadadri-Bhuvanagiri District, bounded by:

NORTH : Land of Satyanarayana, SOUTH : Land of Kotta Bal Reddy, EAST : Panadhi, WEST : Land of Raji Reddy

SCHEDULE OF PROPERTY

All that the Plot No. 341, admeasuring 200 Sq. yds, in Sy.Nos.22, 23, 25, 26, 27, 28, 29, 30 & 31, situated at Temple Town, Cheemalkondur Village, Bhongir Mandal, Yadadri-Bhuvanagiri District, bounded by: NORTH : Plot No. 340, SOUTH : Plot No. 342, EAST : 33' wide road, WEST: Plot No.320

Hence you are hereby directed to appear before the court either in person or through your counsel on 15-3-2023, failing which the case will be decided ex-parte, basing on the records available before the court.

// BY ORDER OF THE COURT //

(Sd/-)

K.SUDERSHAN

Advocate,

H. No, 3-6-69/B/13, Avanthinagar Colony, Basheerbagh, Hyderabad-29

Mobile: 9848199270

విద్యుత్ అధికారుల వైఖరికి నిరసనగా ధర్నా



నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కరెంటు అధికారుల వైఖరికి నిరసనగా గురువారం సూర్యాపేట జనగాం ప్రధాన రహదారిపై గ్రామానికి చెందిన దళితులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటు బిల్లు కట్టలేదని సాకుతో గ్రామంలో పనిచేస్తున్న కరెంటు సిబ్బంది ఇండ్లల్లోకి చొరబడి దౌర్జన్యంగా ఫ్యాన్లు, టీవీ స్టెప్ లైజర్‌ను ఎత్తుకెళ్లడం బాధాకరమన్నారు. దీని ద్వారా దళితుల ఆత్మగౌరవం దెబ్బతిన్నదని, అగౌరవపరిచే విధంగా వ్యవహరించిన సిబ్బందిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తామని చెబుతుంటే కరెంటు అధికారులు మాత్రం అటువంటి పథకం ఏమీ లేదని ముక్కు పిండి బిల్లులు వసూలు చేస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దళితులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 365 జాతీయ రహదారిపై ఒక గంట సేపు ధర్నా , రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ముత్తయ్య ధర్నా చేస్తున్న వారితో మాట్లాడి కరెంటు సిబ్బంది తీసుకెళ్లిన వస్తువులను తిరిగి ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పంది గణేష్, ఎర్ర నరేష్, నాతి వీరమల్లు, అంబేద్కర్, ఎర్ర రాంబాబు, యాకోబు, గిరిప్రసాద్, సురేష్, నరసింహ, అవిలయ్య, బాబేష్ ,రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -చివ్వేంల

జాతీయ రహదారి 365(బి బి)అక్కలదేవిగూడెం వద్ద అండర్ పాస్, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం సమీప గ్రామాల, తండాల ప్రజాప్రతినిదులతో కలిసి జాతీయ రహదారి 365(బి బి) అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి 365 (బి బి) అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వారివెంట సర్పంచులు పుట్ట గురువేందర్, భిక్షం నాయక్, మిర్యాల గోవిందరెడ్డి, అనిల్ నాయక్,వెంకన్న, మండవ మధు, అమరగాని ఆంజనేయులు, లోడే వెంకన్న, పుట్ట వెంకన్న, పుట్ట చంద్రయ్య, శ్రీను నాయక్, శిగ వీరస్వామి, అమరగాని నాగయ్య, పుట్ట వెంకన్న, లోడే నాగరాజు, గునుగుంట్ల విజయ్, గునుగుంట్ల సైదులు,మండవ నవీన్, మండల సందీప్ గుద్దేటి వెంకన్న పాల్గొన్నారు.



కంటి వెలుగు పేద ప్రజలకు వరం

చివ్వేంల :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజల పాలిట వరమని బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు, అక్కలదేవిగూడెం సర్పంచ్ పుట్ట గురువేందర్ గౌడ్ అన్నారు. గురువారం అక్కలదేవిగూడెం గ్రామపంచాయతి కార్యాలయం లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుక, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, సూపర్వైజర్ శిరోమణి, ఏఎన్ఎం మండవ ఉష, నరేంద్రనాథ్,సలీం, శ్రీనివాస్ రెడ్డి, అంగన్ వాడి టీచర్ రాధిక, గ్రామపంచాయతి సిబ్బంది దుర్గ ప్రసాద్, జాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాల గడువు పెంపు

నవతెలంగాణ -ఆత్మకూర్ఎస్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి 100 సీట్లు 7 ,8, 9, 10 తరగతులలో మిగిలిన సీట్లు భర్తీకి ప్రవేశ పరీక్ష దరఖాస్తును ఈ నెల 22 వరకు గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ జి. భాగ్యలక్ష్మి తెలిపారు. https://telanganams.cgg.gov.in అనే వెబ్ సైట్ లో ఆన్ లైన్ చేసుకోవాలని తెలిపారు.

ఆలయాలు సంస్కృతీ, సాంప్రదాయాలకు నిలయాలు



- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ- నూతనకల్

ఆలయాలు మన సంస్కృతీ, సాంప్రదాయాలకు నిలయాలని అలాంటి ఆలయాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసుకొని భక్తి భావాన్ని పెంపొందింప చేసుకోవాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ ధ్వజారోహణ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతోనే మనసు ప్రశాంతత దొరుకుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలను కేటాయించి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డి, పగిళ్ల అశోక్ రెడ్డి, కొంపల్లి మల్లారెడ్డి,తోణుకునూరి సైదులు గౌడ్, పెద్దనేమిల గ్రామ సర్పంచ్ మరాటి రామస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు, , గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తితో మనసుకు ప్రశాంతత : ఎమ్మెల్యే

దైవభక్తితో మనసుకు ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ లు అన్నారు.గురువారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం, ధ్వజారోహణ మహోత్సవ కార్యక్రమలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండడంతో పాటు స్నేహ భావంతో మెలగాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచ్ మాతంగి సోమనరసమ్మ ఎల్లయ్య బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, వన్నాల సైదిరెడ్డి ,మల్లారెడ్డి చూడి లింగారెడ్డి గార్డుల లింగరాజు, యాస ఎల్లారెడ్డి , కనకటి మహేష్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 19 OF 2017

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 8-2-216, Kothagudem Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Thati Rambabu & 4 others

To

Opponent No.2. Mohammad Gousuddin, S/o. Hussain, Age:46 years, Occ: SGT, PS, Mogalaikota, Kodada, R/o. H.No. 6-15/1/A, Muslim Bazar, Near CSI Church, Kodada Mandal, Nalgonda District

Opponent No.5. Lakshmalla Somaiah, S/o. Peda Nagaiah, Age: 47 years, Occ: SGT, HM, CPS, Kodad, R/o. H.No. 8-115/A, Azad Nagar, Kodad Mandal, Nalgonda District.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 52,207=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 28-02-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:00 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinct Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Matta Parijatha, W/o. Matta Shankar Babu D/o. V.Pullaiah,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the house bearing No.3-93, Consisting of Two Bed Rooms, One Hall, One Kitchen, One Hall and Open Place with Toilets, admeasuring 152 Sq.yards or equivalent to 127.072 Sq.mtrs, With R.C.C. Roof area 800 St, Situated at Gramakantam, Nandanam Village, Bhongir Revenue Mandal, Yadadri Bhuvanagiri District, under G.P. Nandanam and Bounded as follows:-NORTH:House of Mulugu Laxmaiah, SOUTH:50 Wide Road, EAST:House of Matta Santhosh, WEST:House of Matta Shettaiah

towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet wil proceed with the transaction.

S.Srinivas RAO
A.Supriya,Advocate,
H.No.2-19-79/A/10/A,Balaji Enclave Extn, East Kalyanpur, Uppal,Hyderabad- 39
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. **Jala Narsimha, S/o. J.Buchaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. All that the Open Place, in Survey No.347/AA2. admeasuring 364 Sq.yards or 304.3 Sq.mtrs, Situated at Ramannapet Village, Ramannapet Mandal, Yadadri Bhuvanagiri District and Bounded as follows:- NORTH:24 feet Road, SOUTH: Land of Marapelli Shakunthalamma,EAST:: 15 feet Road,WEST:15 feet Road

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.Srinivas RAO
A.Supriya,Advocate,
H.No.2-19-79/A/10/A,Balaji Enclave Extn, East Kalyanpur, Uppal,Hyderabad-39,Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Gundu Lalitha, W/o. Gundu Narsimha**, approached our client for finance and accepted to deposit ht title deeds in respet of hy property **i.c. All that the Open Place in Dilapidated house bearing No.6-42/3, (Assessment No.1146), (Now in the shape of open Place), admeasuring 216 Sq.yards or equivalent to 180.576 Sq.mtrs, Situated at Siripuram Village, Ramannapet Revenue Mandal, Yadadri Bhuvanagiri District, under G.P. Siripuram and Bounded as follows:-**NORTH:Open Plot of Rapolu Papaiah,SOUTH:Open Plot of Cherupally Venkatesham, EAST:Bazar, WEST:Bazar,

towards security for the loan availed by hn. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.Srinivas RAO
A.Supriya,Advocate,
H.No.2-19-79/A/10/A,Balaji Enclave Extn, East Kalyanpur, Uppal,Hyderabad- 39
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Kadegalla Rajitha, W/o. Ravinder,** approached our client for finance and accepted to deposit her title deeds in respct of her property i.e. **All that the Open Place in Dilapidated house bearing No.3-16/1 (ASS No.608), (Now in the shape of open Plot), admeasuring 140sq.yards or equivalent to 117.04 Sq.mtrs, Situated at Gramakantam, Nagaram Village, Nagaram Gramapa nchayath, Valigonda Revenue Mandal, Yadadri Bhuvanagiri District and Bounded as follows:-** NORTH:House of Salamma, SOUTH: House of Earpula Papaiah,EAST:House of Muthyala Shiva Rajamma,WEST:C.C. Road. towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinct will proceed with the transaction.

S.Srinivas RAO
A.Supriya,Advocate,
H.No.2-19-79/A/10/A,Balaji Enclave Extn, East Kalyanpur, Uppal,Hyderabad- 39
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch. Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Nimmanagoti Soni Alias Siliveru Sony, W/o. S.Yashwanth Kumar, D/o. Nimmanagoti Srinuvasulu,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the part and parcel of Open Plot No.190, in Survey No.344, 345 &346, in Ward No.5, Block No.11, Inside Residential Zone, admeasuring 207.05Sq.yards or 173.49 Sq.mtrs, Situated at Near Shanthi Nagar, Gollaguda Village, Nalgonda Town, Nalgonda Municipality, Nalgonda District and Bounded as follows:-NORTH:Plot No.189,SOUTH:Plot No.191,EAST:Plot No. 181, WEST:30-0 Wide Road.

towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.Srinivas RAO
A.Supriya,Advocate,
H.No.2-19-79/A/10/A,Balaji Enclave Extn, East Kalyanpur, Uppal,Hyderabad- 39
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Vanam Chandra Mouli, S/o. Srirangam,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. **All that piece and parcel of Open Plot No.1, admeasuring 198 Sq.yards or equivalent to 165.52 Sq.mtrs, in Survey No.146/ and 146/ Situated at Janampally Village, Ramannapet Revenue Mandal, Yadadri Bhuvanagiri Dist and Bounded as follows:-**

NORTH : 6 Feet Lane and Plot No.2
SOUTH: 6 Feet Lane and Plot No.02
EAST:15 Feet Wide Road
WEST:15 Feet Wide Road

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction

S.Srinivas RAO
A.Supriya,Advocate,
H.No.2-19-79/A/10/A,Balaji Enclave Extn, East Kalyanpur, Uppal,Hyderabad- 39
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business S**mt. Kandula Pulamma, W/o. Kandula Anjaiah,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the Open Place in Dilapidated house bearing No.5-40 (4-108 Old Number), vide Assessment No.447, (Now in the shape of open Place), admeasuring 327 Sq.yards or equivalent to 273.372 Sq.mtrs, Situated at Gramakantam, Redla Repaka Village, Redla Repaka Gramapanchayath, Valigonda Revenue Mandal, Yadadri Bhuvanagiri District and Bounded as follows:-NORTH:C.C. Road,SOUTH:House of Ukkurthi Ramesh,EAST:Open Place of Kandula Sreenu,WEST:C.C. Road

towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.Srinivas RAO
A.Supriya,Advocate,
H.No.2-19-79/A/10/A,Balaji Enclave Extn, East Kalyanpur, Uppal,Hyderabad- 39
Cell: 9948104019

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023



ఆయుష్మాన్ భవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య మిత్ర మొగలగాని కాటమయ్య మండల కేంద్రంలో గురువారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు వారందరూ ఈ పథకానికి అర్హులన్నారు. ప్రతి కుటుంబ సభ్యులకి రూ.5 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. నమోదు కొరకు ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య మిత్ర ద్వారా, వంశీ సిఎస్సి ఆన్లైన్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్ నమోదు సమయంలో తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు వెంట తీసుకురావాలని కోరారు.

ప్రకాశ్‌కారత్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



బెంగాల్ రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభల లో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి ప్రకాశ్‌కారత్‌ను వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు జాతీయ మహాసభలలో గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ల యాదగిరి, జూకంటి పౌలు, పెంటయ్య, సైదులు, రాములక్క తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి భవనం పాతబడి పోయింది

- అవసరమున్నంతవరకు వైద్యులు అందుబాటులో ఉంటారు
- రాష్ట్రవ్యాప్తంగా నూతన డాక్టర్ల నియామకం జరుగుతుంది
- అన్ని సదుపాయాలనూ మెరుగుపరుస్తాం
- రోగులకు చిరునవ్వుతో వైద్యం అందించాలి
- వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్

నవతెలంగాణ- రామన్నపేట



ఆస్పత్రి భవనం పూర్తిగా పాతబడిపోయిందని ఆస్పత్రిలో వైద్యులకు రోగులకు అందుతున్న సేవలను ఆస్పత్రి భవనాన్ని ,పరిసరాలను పూర్తిగా పరిశీలించామని, నివేదికను ప్రభుత్వం దృష్టికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్తానని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియాస్పత్రిని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్ ను, పిల్లల వార్డును, ప్రసూతి వార్డును, లేబర్ రూమును, జనరల్ వార్డును, బ్లడ్ బ్యాంక్ భవనాన్ని, పోస్టుమార్టం రూమును, పరిసరాలను డిస్పెన్సరీని, ఆస్పత్రి భవనంలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలను, పరిశీలించడంతోపాటు ఆసుపత్రి భవనం పైకి భవనాన్ని వాటర్ ట్యాంకులను పూర్తిగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని డాక్టర్లకు సిబ్బందికి అనేక సూచనలు చేశారు. కొత్త డిజిటల్ ఎక్సరే అందుబాటులో ఉన్నందున పాత ఎక్స్ రే మిషన్ ను తిరిగి పంపించాలని ఆయన సూచించారు. రోగులను చిరునవ్వుతో పలకరిస్తూ వైద్య సేవలను అందించాలని సిబ్బందికి ఆయన ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రులను సందర్శించి పరిశీలించాలని, పరిశీలించి ఆస్పత్రులపై నివేదిక నివ్వాలని సూచించడంలో భాగంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులు మాత్రమే సేవలందిస్తున్నారని మరో నలుగురు వైద్యులు త్వరలో భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రి నుండి ఇక్కడికి డిప్యూటేషన్ మీద పంపిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలకు 208 మంది వైద్యుల నియామకం జరుగుతుందని, అందులో భాగంగా అన్ని ఆసుపత్రులకు నూతన వైద్యులు వస్తారన్నారు. రోగులకు అవసరం అవసరమున్నంత మంది వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సిపిఐ ఎం పార్టీ నాయకులు, స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండి రెహాన్ తో పాటు స్థానికులు ఇచ్చిన వినతి మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఆసుపత్రి భవనం పెచ్చులు ఊడుతున్నదన వెంటనే మరమ్మతుల కోసం ఎస్టిమేట్ ఇవ్వాలని సూపర్ ఆదేశించామని ఆయన నివేదిక ఇచ్చిన వెంటనే తక్షణ మరమ్మతులు చేపడతామని ఆయన తెలిపారు. ఆయన వెంట జాయింట్ కమిషనర్ డాక్టర్ కె.వి రమేష్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్ను నాయక్, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని వినతి

రామన్నపేట ప్రభుత్వాస్పత్రిలో తక్షణ సమస్యగా ఉన్న గైనకాలజిస్టు, అనస్తీషియా, కార్డియాలజిస్టు, జనరల్ ఫిజిషన్ డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని ఆస్పత్రి తనిఖీకి వచ్చిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ కు సీపీఐ(ఎం) మండల కమిటి ఆద్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యను వివరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ సుమారుగా ఏడు మండలాల ప్రజలకు వైద్య సేవలందించే ఆస్పత్రి రోజుకు 300 మంది ఓపి వస్తుండగా కేవలం ముగ్గురు డాక్టర్లు మాత్రమే ఉండటంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆస్పత్రిపెచ్చులూడి రోగులపై పడుతున్నవని, ప్రభుత్వం వేంటనే స్పందించి, నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. తక్షణం స్పందించిన కమిషనర్ లేదు అజయ్ కుమార్ మరో నాలుగు డాక్టర్ పోస్టులు వెంటనే కేటాయిస్తున్నామని, మిగిలిన సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల నాయకులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, నీల అయిలయ్య, వేముల సైదులు, పిట్టల శ్రీనివాస్, గంటెపాక శివ కుమార్, పల్లె సత్యం, మేట్టు శ్రవణ్ కుమార్, పండుగ రాజమల్లు, గుండాల భిక్షం, తాడూరి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులను అరికట్టాలి


నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలో అనేకచోట్ల భూకబ్జాదారులు ఎక్కువ అవుతున్నారని ఎక్కడైనా భూమి ఖాళీగా ఉంటే వాటిని కబ్జా చేస్తున్నారని అలాంటి వారిని వెంటనే శిక్షించాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ ,సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్ కాంగ్రెసు పట్టణ అధ్యక్షులు ఎజాస్ అన్నారు. గురువారం ఆవాజ్ ఆధ్వర్యంలోతహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్షాలు, కొలనుపాక గ్రామస్తులు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 1646 47 లోని 13 ఎకరాల 38 గుంటల వక్ఫ్ బోర్డు భూములను రక్షించడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కొలను పాక భూములకు సంబంధించి హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ ఆ తీర్పును అమలు చేయడం కోసం అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అధికారులు, కబ్జాదారులు కలిసి ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , బీజేపీ పట్టణ అధ్యక్షులు బడుగు జాంగిర్ ,బీఎస్పీ జిల్లా నాయకులు తుంగ కుమార్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు అడివయ్య, ఆవాజ్ జిల్లా నాయకులు లతీఫ్, అఖిలపక్ష కన్వీనర్ సలీం, వైయస్సార్ తెలంగాణ నియోజకవర్గం కోఆర్డినేటర్ నరేష్, బీఎస్పీ మండల అధ్యక్షులు నవీన్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రాజేష్ ,బిజెపి నాయకులు సుభాష్ ,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సంఘీ రాజు ,మజీద్ కమిటీ అధ్యక్షులు అజ్మత్, ఖలీల్, కొలనుపాక మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మజాహర్, ఎండి ఇబ్రహీ ,రియాజ్ ,ఉస్మాన్, సయ్యద్, అబ్బాస్ ,ఇమ్రాన్ ,గౌస్ ,బాబా, భాష, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన నాయకులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ , ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ఆలేరు పట్టణ టీఆర్ఎస్ నాయకులు శాలువాతో యాదగిరిగుట్టలో పనుల శంకుస్థాపనకు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానం చేశారు. మంత్రికి సన్మానం చేసిన వారిలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొట్ల పరమేశ్వర్, పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు ఆడపు బాలస్వామి, జంపాల దశరథ, దాసి సంతోష్ , పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, అంజన్, చిమ్మి శివమల్లుఉన్నారు.

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్‌వెన్ రెడ్డి రాజు పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ గురువారం మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, 15 మంది కౌన్సిలర్లు కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పొల్లోజు శ్రీధర్, ఆలే నాగరాజు, ఉబు వరమ్మ, కొయ్యాడ సైదులు, దండ హిమబిందు, తాడూరు శిరీష, బోడిగే అరుణ, గోపగాని లక్ష్మణ్, అంతటి విజయలక్ష్మి, సంద గళ్ళ విజయ, కామిశెట్టి శైలజ, కాసర్ల మంజుల, సుల్తాన్ రాజు, పొల్లోజు వనజ, కోరగోని లింగస్వామిలు ఉన్నారు.

ఇండోర్ స్టేడియానికి కేటాయించిన ప్రభుత్వ భూమిని సమగ్రంగా సర్వే జరిపించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 171 సర్వేనెంబర్‌లో ఇండోర్ స్టేడియానికి ప్రభుత్వం కేటాయించిన మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమికి సమగ్రంగా సర్వే జరిపించి, ఆక్రమణల నుండి కాపాడాలని కోరుతూ గురువారం చౌటుప్పల్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పట్టణకేంద్రంలో 2012-13 సంవత్సరం ఇండోర్ స్టేడియం మంజూరైందన్నారు. ప్రస్తుతం స్టేడియానికి కేటాయించిన భూమి అన్యాక్రాంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ శంకర్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, బత్తుల శంకర్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పరమేశ్‌గౌడ్, లింగస్వామి, అంజయ్యయాదవ్, రామచంద్రం ఉన్నారు.

పనిభద్రత కల్పించాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి పని భద్రత కల్పించాలని ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో రాత్రి బస చేసి ఉదయం బాదురుపేట మంత పూరి గ్రామాల మీదు ముటకొండూరుకు బయలుదేరుతున్న పాదయాత్ర కు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు ..ఈ కార్యక్రమంలో ఘన గని మల్లేష్, సంగీ రాజు, చింతల నాగరాజు, డివైఎఫ్ఐ నాయకులు వడ్డమాను విప్లవ్ కుమార్ , ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నరేష్. నాగరాజు. తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

ఆలేరురూరల్ : మండలంలోని టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్డు సభ్యులు గురువారం అల్పాహారం పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీల రామన్న, ఎస్ఎంసి చైర్మెన్ ముదిగొండ జాంగీర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు రవీంద్ర చారి, శ్రీనివాస్, సంధ్యారాణి ,వెంకటేష్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలున్ని బంధువులకు అప్పగింత

నవతెలంగాణ- భువనగిరి



ఇంటినుంచి పారిపోయి తప్పి పోయిన బాలున్ని, బంధువులకు అప్పగించిన సంఘటన గురువారం భువనగిరి లో చోటుచేసుకుంది. బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా వడిచెర్ల గ్రామానికి చెందిన సాతెల్లి యాకయ్య ఏకైక కుమారుడు భరత్ కుమార్ (12), వడిచెర్ల గ్రామం లోని మై మాస్టర్ పబ్లిక్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం 8 గంటలకు బడికి వెళ్ళకుండా, జనగాం బస్టాండ్ కు వచ్చి, బస్ ఎక్కి భువనగిరి కి వచ్చాడు. భువనగిరి లో ఎక్కడికి వెళ్ళాలో తెలియక పట్టణంలోని శ్రీజ గ్యాస్ రిపేరింగ్ షాప్ వద్దకు వచ్చి కూర్చున్నాడు. షాప్ నిర్వాహకుడు ఉడుత రవి బాలున్ని చేరదీసి, భోజనం పెట్టించి,బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ కు సమాచారం ఇవ్వడంతో, ఆయన బాలుని వివరాలు తెలుసుకుని, బాలుని బంధువులు భువనగిరి మండలం బొమ్మాయిపల్లి కి చెందిన చింతల మల్లేష్ కు సమాచారం ఇచ్చి బాలుడిని బంధువు మల్లేష్ కు అప్పగించారు. ఆ తరువాత బాలుని తండ్రి యాకయ్య తో మాట్లాడి బంధువులకు అప్పగించిన విషయం తెలియజేసారు. పిల్లల నడవడిక పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పిల్లల పట్ల అనునిత్యం తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం అని ఆయన కోరారు. బాలుడిని బంధువులకు అప్పగించిన సంఘటన పట్ల పలువురు అభినందించారు..

'కార్పొరేటు శక్తులకు కొమ్ముకాస్తున్న మదర్ డైయిరీ'

నవతెలంగాణ- ఆలేరురూరల్/ఆలేరుటౌన్

కార్పొరేట్ శక్తులకు మదర్ డైయిరీ కొమ్ము కాస్తుందని సారాజిపేట పాల చైర్మెన్ బత్తుల నరేందర్ రెడ్డి మండిపడ్డారు .గురువారం మండల కేంద్రంలోని మండల కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మదర్ డెయిరీ చరిత్రలోనే ఇది ఒక చీకటి రోజు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ బోర్డు మీటింగ్‌లో నైనా సన్న చిన్న కారు రైతులకు రేటు పెంచుతూ ఎక్కువ పాలు పోసే రైతులకు ఇన్సెంటివ్ ఇస్తారు. కానీ 168 వ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు ఒక రోజుకు 25 లీటర్ల పాలు పోసేవారికి రెండు రూపాయలు 50 లీటర్లు పోసేవారికి మూడు రూపాయలు పెంచడం చూస్తుంటే కేవలం ఎన్నికల్లో సహాయం చేసిన వారికి గురుదక్షిణ చెల్లించినట్లు ఉన్నది అని ఆరోపించారు. రైతుకు గిట్టుబాటు అయ్యే విధంగా గేదె పాలకు కేజీ ఫ్యాటు రూ.800 ఆవుపాలకు కేజీకి రూ.350 ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టౌన్ అధ్యక్షుడు ఎజాస్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ -ఆలేరురూరల్

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య సమక్షంలో వారి నివాసంలో .ఆలేరు మండలం శర్బానపురం గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్ ఆధ్వర్యం లో వివిధ పార్టీల నుండి గ్రామ ఉపసర్పంచ్ గడ్డమిది నరేష్, సిరిగిరి సారయ్య, కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఈ కార్యక్రమం లో ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు కొండ్రోజు వేంకటేశ్వరాజు,కరే రమేష్, సురేష్,బొడ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చదరంగ పోటీలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలకు జిల్లా స్థాయి చదరంగపు క్రీడా పోటీలను జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నుంచి మహిళ క్రీడాకారులు పాల్గొన్నాగా, మొదటి ఆర్ గ్యంట, రెండవ స్థానము టి వైష్ణవి, మూడవ బహుమతి దీప్తి, నాలుగో బహుమతి అక్షర గెలుపొందగా, మొదటి, రెండవ బహుమతులు గెలుపొందారు. వారు ఈనెల 17న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి చదరంగపు క్రీడ పోటీలలో పాల్గొననునట్లు తెలిపారు.ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీలత వ్యవహరించారు. గెలుపొందిన సర్టిఫికట్స్, షీల్డ్‌లు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ధనంజనేయులు, కార్యాలయం సిబ్బంది మురలి, జయ, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ స్టాలిన్ బాబు, ఏఎల్ఓ మొయిజ్, శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ తోటకూర యాదయ్య, కృష్ణ, జి.ప్రసాద్ పాల్గొన్నారు



రూ.లక్షా 75వేల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంకు చెందిన ఎ.భానుకు ఆసుపత్రి ఖర్చుల కోసం మంజూరైన లక్షా 75వేల రూపాయల ఎల్‌ఓసీని గురువారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భాను అన్న భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సుర్కంటి నవీన్‌రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేశం, ఎర్ర ఊషయ్య, వల్లందాసు సతీశ్ ఉన్నారు

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Chilla Sumathi, W/o. Saidulu, R/o. Arvapally Village of Jajireddygudem Mandal** is proposing to mortgage her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open Plot to an extent of 181.5 Sq.Yards in Sy.No. 486/6/2 of Jajireddygudem Revenue Village situated at Arvapally Grampanchayat, Jajireddygudem Mandal, Suryapet District and bounded by :-
North: 18 Feet Road
South: Place of Komari
East : Place of Komari Suresh
West : 22 Feet Road

M. ESHWAR KUMAR
Advocate, Suryapet.
Cell: 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Chintha Renuka, W/o. Yadagiri, R/o. Shaligouraram Village and Mandal** is proposing to mortgage her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 7-21 to an extent of 186 Sq.Yards situated at Shaligouraram Grampanchayat, Shaligouraram Village and Mandal, Suryapet District and bounded by:-
North: House of Bhatta Maraiah
South: House of Chintha Dhanunjay
East : House of Thatipamula Ramaswamy
West : 18 Feet Road

M. ESHWAR KUMAR
Advocate, Suryapet.
Cell: 9848198660.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT NALGONDA.
O.S.NO.76 OF 2023.

Between:
Mummadi Narsimha Chary and others. .....Plaintiffs.
And
To whomsoever it may concern. ....Defendants.

To:
All Concerned.

Take notice that the petitioner filed the above O.S. to declare them as legal heirs in respect of the Death and service benefits of deceased Bogoju Vijayalaxmi, who is wife of the plaintiff No.1 and mother of the Defendant Nos.2 and 3 who was a Govt Teacher in MPPS School, Thondalvai Village, Narktepally Mandal, Nalgonda District and the said case is posted to 14-03-2023.

Therefore, if anybody has got objection, appear before the above court on the said date at 10-30 A.M., and submit in writing any representation if any. Otherwise the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
GALI SRINIVAS,
Advocate, Nalgonda.
Nalgonda,
Dt. 16-02-2023.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Kolichelma Srinivas, S/o. Pentaiah, R/o. Yerrapahad Village of Nuthankal Mandal** is proposing to mortgage his owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open plot to an extent of 114 Sq.Yards in Sy.No. 297/Aa of B.Madharam Revenue Village situated at Ward No.1, Block No.6, New Vision School, within the limits of Suryapet Municipality, Suryapet District and bounded by :-
North : Place of Yedindla Laxmaiah
South: Place of Bora Lingaiah
East : House of Shiva Maistry
West : 25 Feet Road

M. ESHWAR KUMAR
Advocate, Suryapet.
Cell: 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Uppunuthala Venkata Ramana, S/o. Mattaiah, R/o. Maddirala Village and Mandal** is proposing to mortgage his owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open Plot No.69 (North Part) to an extent of 100 Sq.Yards in Sy.No. 421/A and 424/E of Maddirala Revenue Village situated at Maddirala Grampanchayat, Maddirala Mandal, Suryapet District and bounded by :-
North: Plot No.70
South: Part of Plot No.69
East : 20 Feet Road
West : Plot No.84

M. ESHWAR KUMAR
Advocate, Suryapet.
Cell: 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Bandari Vijay, S/o. Biksham, R/o. Arvapally Village of Jajireddygudem Mandal** is proposing to mortgage her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-1/72/1 to an extent of 250 Sq.Yards situated at Laxmapuram Grampanchayat, Laxm apuram Village, Nagaram Mandal, Surya pet District and bounded by :-
North : House of Mekala Sri Ramulu
South: House of Shaganti Venkanna
East : House of Shaganti Mallaiah
West : 12 Feet Road

M. ESHWAR KUMAR
Advocate, Suryapet.
Cell: 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Lingampally Saidulu, S/o. Anjaiah, R/o. Arvapally Village of Jajireddygudem Mandal** is proposing to mortgage his owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 6-118 to an extent of 123 Sq.Yards situated at Arvapally Grampanchayat, Jajireddygudem Mandal, Suryapet District and bounded by:-
North: Jajireddygudem Road
South: Place of Lingampally Srinu
East : House of Lingampally Srinu
West : House of Lingampally Venkata Narayana

M. ESHWAR KUMAR
Advocate, Suryapet.
Cell: 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Boyini Shailaja, W/o. Saidulu, R/o. Yerrapahad Village of Nuthankal Mandal** is proposing to mortgage her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-1/72/1 to an extent of 250 Sq.Yards situated at Laxmapuram Grampanchayat, Laxmapuram Village, Nagaram Mandal, Suryapet District and bounded by :-
North: House of Mekala Sri Ramulu
South: House of Shaganti Venkanna
East : House of Shaganti Mallaiah
West: 12 Feet Road

M. ESHWAR KUMAR
Advocate, Suryapet.
Cell: 9848198660.

విద్యుత్తును దుబారా చేయొద్దు

- డీఈ వెంకట కృష్ణయ్య

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిరంతరం రైతులు విద్యుత్తును వ్యవసాయం పంటల కోసం సరఫరా చేస్తున్నామని, విద్యుత్‌ను దుబారా చేయొద్దని డీఈ వెంకట కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానికంగా విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆటోమేటిక్ స్టార్ట్ లను రైతులు మోటార్లకు ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్తు వృధా కావడమే కాకుండా నీరు కూడా వృధా అవుతుందని మోటర్లు త్వరగా చెడిపోయే అవకాశం ఉందన్నారు. విద్యుత్ ఆదా, దుబారా కాకుండా తీసుకోవాల్సిన పై రైతులకు, ప్రజలకు వివరించారు.

ఈఎస్ఐ ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్

హుజూర్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రి సేవలను ప్రజలు సద్వినియోగించుకోవాలని బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గం అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ సందర్శించారు. గురువారం ఆయన ఈఎస్ఐ ఆస్పత్రిని సందర్శించి మాట్లాడారు. నియోజకవర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీలు, రైస్ ఇండస్ట్రీలు ఎక్కువగా ఉన్నాయని, అందులో పని చేసే కార్మికులు, గ్యాస్ ఏజెన్సీ పెట్రోల్ బంకులు వివిధ సంస్థల పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది ఈఎస్ఐ ఆస్పత్రి సేవలను ఉపయోగించుకోవచ్చు అన్నారు. నియోజకవర్గంలో ఆస్పత్రి ఏర్పాటు కోసం కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల పరిశీలన

నవతెలంగాణ-మేళ్లచెర్వు

మేళ్ళచెర్వు మండల కేంద్రంలోని వేపలమాదారం, చౌటపల్లి, వెంకట్రాంపురం గ్రామాలలో స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ చేపట్టిన కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలను కేంద్ర జలశక్తి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బీ.హేమ ఆదిత్య, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ డిపార్మెంట్ సైంటిస్ట్ పీ.యాదయ్య గురువారం పరిశీలించారు. గ్రామాల్లో సంస్థ చేపట్టిన కార్యక్రమాలు చూసి వారు సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని అనడానికి గ్రామాల్లో చేపట్టిన ప్రకృతి వనం, హరితహారం కార్యక్రమాలు అద్దం పడుతున్నాయని వారు తెలిపారు. అలాగే పరిశ్రమలో ఉన్న ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ కోసం తీసుకున్న పనులు కూడా పరిశీలించి సంస్థను అభినందించారు. మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయిఏవట్ట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ వర్క్స్ యునిటెడ్ ఎన్. శ్రీనివాసరావు సంస్థ చేపట్టిన కార్పోరేట్ సోసల్ రెస్పాన్సిలిటీ కార్యక్రమాలను సెంట్రల్ బోర్డ్ అధికారులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎం నాగేశ్వరరరావు, అడ్వైజర్ ఆర్. జగన్నాదరావు, ఏజీఎం శ్రీనివాస్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామచంద్రస్వామి స్వామి కల్యాణ వేడుక

నవతెలంగాణ-కోదాదరూరల్

మండల పరిధిలోని గ్రామంలో రామలక్ష్మి పురం గ్రామంలో సీతారామచంద్రస్వామి వార్షిక కళ్యాణ వేడుక దేవాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు దేవాలయ ఆవరణలో కళ్యాణ వేడుకను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి పాల్గొన్నారు. దేవాలయ చైర్మెన్ కొప్పుల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసాని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ- తిరుమలగిరి

ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లో తెలంగాణ చౌరస్తా లో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం 9: 30 ని"లకు కేక్ కటింగ్ కార్యక్రమం తరువాత హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు,మున్సిపాలిటీ చైర్మెన్,మార్కెట్ చైర్మన్,ఎంపీపీ , జెడ్పిటిసి , పిఎసిఎస్ చైర్మెన్,గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ మెంబెర్స్, మార్కెట్ డైరెక్టర్లు,వార్డు మెంబెర్స్, సింగిల్ విండో డైరెక్టర్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు హాజరుకావాలని కోరారు.

అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ఎస్ఎస్సీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలకు దీటుగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చడానికి సాయంత్రం ప్రత్యేక తరగతులు కొనసాగుతున్న సందర్భంగా అల్పాహరం అందించే కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 75 మంది పదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 1 తేదీ వరకు స్నాక్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మోడల్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తు తేదీని ఈనెల 22 వరకు పొడిగించారనితెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో శిక్షణ అవసరం


నవతెలంగాణ- తుంగతుర్తి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతే శ్రీనివాస్ అన్నారు.గురువారం క్రీడల్లో శిక్షణ పొందుతున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 15 వేల రూపాయల విలువగల షఉస్ లను అందజేసి మాట్లాడారు.ఈ మేరకు ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా శిక్షణకు హాజరై క్రీడల్లో బాగా రాణించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని సూచించారు.క్రీడా సామగ్రిని అందజేసిన ప్రధానోపాధ్యాయులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీడా నిధిలో భాగంగా విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరు వెంకట్రామ నరసమ్మ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బీవనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి, మల్లపాక రవీందర్, నందన్ కుమార్, గుండ్ల ఆంజనేయులు, రమాదేవి, స్వాతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం...చూసొద్దాం!

- ప్రత్యేక లాంచీలను నడపనున్న టూరిజం శాఖ
- చరిత్రకు సజీవసాక్ష్యం ఏలేశ్వరం గట్టు
- పెద్దలకు 200రూ.పిల్లలకు 150

నవతెలంగాణ-నాగార్జునసాగర్.



నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో.. నాగార్జున కొండకు సమీపాన ఉన్న ఏకైక కొండ ఏలేశ్వరం. సాగర్ రిజర్వాయర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లను ఆహ్వానిస్తున్నట్లు నదీ ముఖంగా.. అత్యద్భుత ప్రకృతి సౌందర్యాన్ని కలిగిన రెండు శిఖరాలు కలిగి ఏకైక గుట్టగా విరాజిల్లుతోంది. గుట్ట పైన స్థానం లేక వేల ఏళ్ల క్రితం ఈ కొండ పాదాల చెంతనే నూటొక్క గుళ్లు.. ముక్కోటి దేవతల విగ్రహాలు, చెక్కిన కోటొక్క శిలలు ఉండేవని స్థానిక స్థల పురాణం చెప్తోంది. సాగర్ జలాశయ నిర్మాణానికి ముందు 1962 వరకు నిత్య పూజలు అందుకున్న ఇక్కడి కొండ.. ప్రాజెక్టు నిర్మాణంతో ఒంటరయ్యింది. ముంపునకు ముందు చేపట్టిన తవ్వకాల్లో ఏలేశ్వరం వద్ద లభించిన వందలాది చారిత్రక శాసనాలు, వేలకొలది దేవతా విగ్రహాలు ఇప్పటికీ పలు జిల్లాలతోపాటు హైదరాబాద్‌లోనూ పురావస్తు శాఖ మ్యూజియాల్లో కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. వేల ఏళ్లనాటి చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

అత్యద్భుత ప్రకృతి ఒడిలో ఒదిగి ఉన్న ఏలేశ్వరం కొండ

నేటి రెండు తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా మార్చిన సాగర్ ప్రాజెక్టు నిర్మాణం 60ఏళ్ల క్రితమే ప్రారంభం కాగా.. ఈ బృహత్ జలాశయం విస్తీర్ణం అంతా ఇంతా కాదు. వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 4మండలాల మేర కృష్ణా నీటి పరవళ్లను నందికొండ వద్ద బంధించిన నిర్మాణమే.. నేడు మనం చూస్తున్న నాగార్జున సాగరం. ఈ జలాశయం మధ్యలోనే అలనాటి బౌద్ధ విశ్వవిద్యాలయ ఆనవాళ్లు పొందుపర్చుకున్న నాగార్జున కొండ ఉన్న విషయం తెలిసిందే. కానీ దానికి కొద్ది దూరంలోనే అంతకంటే ఎక్కువ చారిత్రక నేపథ్యం, విస్తృతమైన ఆధ్యాత్మిక అనుబంధం కలిగిన ఏలేశ్వరం గుట్ట ఉందన్న సంగతి ఎవరికీ తెలియకపోవడమే విచారకరం.కాత్యాయనీ సహిత మల్లికార్జునస్వామి వార్ల ఆలయాలతో కూడిన ఏలేశ్వరం మల్లన్న గుట్ట సాగర్ ఆనకట్టకు సుమారు 10కిలోమీటర్ల దూరంలో ఉంది. చందంపేట మండలం బుగ్గతండా, పొగిళ్ల గ్రామాలకు సమాన దూరంలో ఉంటుంది. జలాశయంలో తొలిసారి నీటిని నింపిన నాటి నుంచి ఈ గుట్టకు రాకపోకలు బంద్ అయ్యాయి. నాగార్జున కొండలో బుద్ధుడు, నాగార్జునుడి ఆనవాళ్లను పొందుపరిచి పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చిన నాటి సమైక్య ప్రభుత్వాలు.. అంతకు మించిన చారిత్రక ప్రాముఖ్యతను.. వేల ఏళ్ల క్రితమే దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఏలేశ్వరాన్ని విస్మరించాయి.



ఏటా రెండుసార్లు మాత్రమే లాంచీలు

ఏలేశ్వరం గుట్టపైన సరిపడా స్థలం లేనందున కింద 101 ఆలయాలు.. ముక్కోటి దేవతల విగ్రహాలు చెక్కిన కోటొక్క శిలలు ఉండేవని చెప్తుంటారు. పురావస్తు శాఖ తవ్వకాల్లో లభించిన వేలాది విగ్రహాలు అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. శ్రీశైలానికి సరైన రహదారి మార్గం లేక.. అక్కడికి వెళ్లలేని ఎక్కువ మంది భక్తులు ఏలేశ్వరంను సందర్శించేవారని.. అప్పట్లోనే దక్షిణ కాశీగా ఏలేశ్వరం ప్రసిద్ధి చెందిందని ముంపు గ్రామాల ప్రజలు నేటికీ చెప్పుకుంటుంటారు.ప్రతి ఏటా ఏకాదశి, శివరాత్రి సందర్భంగా రెండు, మూడు రోజులపాటు ప్రత్యేకంగా లాంచీలు ఏర్పాటు చేయడంతో భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కార్తీక పౌర్ణమి, శ్రావణ మాసంలోనూ లాంచీలు నడిపేందుకు అనుమతి లభించినా.. ప్రస్తుతం అవి చేపట్టడం లేదు. మిగిలిన సమయాల్లో మాత్రం ఇక్కడికి వెళ్లాలంటే ప్రత్యేకంగా అనుమతులు తీసుకుని.. ప్రైవేటు పడవల్లో వెళ్లాల్సిందే.దక్షణ ప్రాంతంలో కృష్ణానది తీరంలో ఉన్న ఏలేశ్వరం గ్రామం చరిత్ర ప్రసిద్ధి పొందింది. ఇక్కడ పర్వతం మీద కాత్యాయని సమేత ఏలేశ్వరస్వామి దేవాలయం నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో చరిత్రక ఏలేశ్వరస్వామి క్షేత్రం, శివరాత్రినాడు మాత్రమే ప్రత్యేక లాంచీలు, సంతనస్వామి చెంతకు చేరుకునే అరుదైన అవకాశం. ప్రకృతి అందాల నడుమ జూలు విప్పిపడుకున్న సింహం ఆకారంలో కొండగట్టు ఉంటుంది.

ఆలయ విశిష్ట

నాగార్జునసాగర్ జలాశయం మధ్యలోనికి కాత్యాయనీ ఏలేశ్వరస్వామిక్షేత్రం ఎంతో మహిమానిత్యం గలదని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో మహాశివరాత్రి రోజున ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. 1962కు ముందు ప్రతి ఏడాది తొలి ఏకదశి, మహాశివరాత్రి సందర్భంగా 21రోజులపాటు వైభవంగా ఉత్సావాలు జరిగేవని ప్రతీతి. ఇప్పటికి గుట్టపై కాత్యాయని దేవి ఆలయం, ఎగువన మల్లిఖార్జున ఆలయాలు కాకతీయుల కాలంలో ఘనమైన పూజలు అందుకున్నట్లు ఏలేశ్వరంలో లభించిన శాసనాల ద్వారా తెలుస్తుంది. గణపతి దేవుడితో సహా ఎందరో రాజులు ఇక్కడ సమీపంలోని గ్రామాలకు గ్రామాలనే ఏలేశ్వరస్వామికి పూజల నిమిత్తం భూములులను ధారధత్తం చేసినట్లు తెలుస్తుంది. ఇతిహాసయుగంలోనే ఏలేశ్వరస్వామి వెలసిననట్లు గ్రంధాల ద్వారా తెలుస్తుంది. కుశాద్వాజుని కుమారై "ఏల" తపస్సు చేసి శివసాక్షత్సరం పొందడం వల్లనే ఈ క్షేత్రం ఏలేశ్వరంగా పేరు గాచిందని శ్రీశైలం స్థల పురాణంలో ఉంది. ఏలేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో మాధవస్వామి, ఆంజనేయస్వామి, మలమ్మ, మాధవస్వామి ఆలయాలు ఉన్నాయి.కోర్కెలు తీర్చెదైవంగా భక్తుల నమ్మకం, హరిహర మల్లన్న, సంతన మల్లన్న, సాక్షిమల్లన్నగా కొలుస్తారు. ఈ క్షేత్రంలో 101 గుడి, కోటొక్క శిలా, వేయికవ్వములు ఆడినట్లు పెద్దలు చెబుతారు. సంతానంలేని వారు నదిలో స్నానం చేసి నోటిలో నువ్వులు పెట్టుకుని కొండపై ఉన్న బండపై ఉమ్మితే ఎన్నినువ్వులు పూస్తే అంతమంది పిల్లలు పుడతారని భక్తుల నమ్మకం. ఈ క్షేత్రం శ్రీ ఈశాన్య ద్వారంగా, దక్షిణకాశీగా పేరొందింది. పలనాటి బ్రహ్మనాయుడు యుద్ధం చేసి తలదాచుకోవడానికి ఇక్కడికి వచ్చాడనీ, అప్పుడు మొసలి బారిన పడినప్పుడు తన ప్రాణాల్ని కాపాడమని ఈశ్వరుని వేడుకుంటాడు. అప్పుడు ఈశ్వరుడు ప్రత్యక్షమై మొసలి బారి నుంచి కాపాడాడు. ఆ కృతజ్ఞతతో "పలనాటిబ్రహ్మనాయుడు" భక్తితో కొండ పైకి ఆలయం వరకు మెట్లు కట్టించాడని చరిత్ర చెబుతోంది.

నాగార్జునసాగర్ నుండి ఏలేశ్వరం కొండకు లాంచీల ఏర్పాటు

నాగార్జునసాగర్ నుండి జలాశయం మధ్యలో ఉన్న ఏలేశ్వరం కొండకు పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో నడిపే లాంచీలను మహాశివరాత్రిని పురస్కరించుకొని వచ్చే 18 వ తేదీన ఉదయం నుండి సాయంత్రం వరకు లాంచీలను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు టూరిజం శాఖ అధికారులు తెలిపారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయవిహార్ వద్ద గల లాంచీ స్టేషన్ నుండి ఏలేశ్వరం కొండకు ఏర్పాటు చేస్తున్నామని పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.150 టికెట్ ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. శివరాత్రి రోజు ఉదయం 6గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు లాంచీల రాకపోకలకు ప్రతి రెండు గంటలకొకసారి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏలేశ్వరం మల్లయ్య గట్టు జాతర మార్చి 18 న నిర్వహిస్తున్నట్లు దేవాలయ పూర్వవైభవ వ్యవస్థాపక ఛైర్మన్ చంద్రవంక చిన్నరామస్వామి తెలిపారు.రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే పోచంపాడు బ్యాంకు లక్ష్యం

- బ్యాంకు ఖాతాదారునికి ప్రమాద బీమా చెక్కు అందజేసిన చైర్మెన్ కర్నాటి సుబ్రహ్మణ్యం, సీఈవో సీత శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే పోచంపాడు బ్యాంకు లక్ష్యమని బ్యాంకు చైర్మెన్ కర్నాటి సుబ్రహ్మణ్యం, సీఈవో సీత శ్రీనివాస్ లు తెలిపారు. గురువారం స్థానిక పోచంపాడు బ్యాంకులో సేవింగ్ ఖాతాదారుడు దాసరి వీరయ్య ప్రమాదవ శాత్తు మరణించడం తో ఆయన భార్య నాగలక్ష్మి కి లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బ్యాంకులో ని ఖాతాదారులకు ప్రమాదవ శాత్తూ మరణిస్తే గ్రూప్ జనతా వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ ద్వారా లక్ష రూపాయలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తుందని చెప్పారు.బ్యాంకు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ చెల్లిస్తూ, సులభమైన పద్ధతిలో రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేటలోని తమ శాఖ బ్యాంకు అత్యుత్తమ విలువలతో పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ మేనేజర్ ఎం కిషన్, అకౌంటెంట్ ఆకుల సాయికుమారి, కర్నాటి మల్లికార్జున్, కవిత శృతి సైదులు హిందూ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా మాల్వియాను సన్మానించిన జిల్లా కలెక్టర్

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



మధ్యప్రదేశ్‌కు చెందిన ఆశా మాల్వియా అమ్మాయి మహిళా రక్షణ, మహిళా సాధికారత సందేశాన్ని తెలియజేస్తూ భోపాల్ లో ప్రారంభించిన సైకిల్ యాత్ర ఆగస్టు ఢిల్లీకి చేరుకొని గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాకు రాగా కలెక్టర్ పమేలా సత్పతి ఆమెను ఘనంగా సన్మానించారు. కాగా మధ్యప్రదేశ్ కు చెందిన ఆశ మాల్వియా అమ్మాయి మధ్యప్రదేశ్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించి 25 వేల పైగా కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణం చేయనున్న ఆశా మాల్వియా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ప్రవేశించి హైదరాబాద్లో గవర్నర్ ని కలిసిన అనంతరం నవభారత్ యువజన సంఘం ప్రత్యేక ఆహ్వానం మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాకు రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులో గొప్ప సందేశంతో చేస్తున్న సైకిల్ యాత్రను అభినందించారు. ఇప్పటివరకు 8875 కిలోమీటర్లు పూర్తి చేసింది. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి , జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ , నవభారత్ యువజన సంఘం అధ్యక్షుడు సరగడ కరుణ్ పాల్గొన్నారు.



పందులతో పరేషాన్

నవతెలంగాణ-ఆలేరురూరల్

జిల్లా పరిషత్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో నిరంతరం పందులతో పరేషాన్ గా ఉందని ఎస్ ఎస్‌సిఐ మండల అధ్యక్షుడు సుంకరి విక్రం అన్నారు .గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రైమరీ పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు కూర్చోవడానికి కూడా బెంచీలు లేవని , మధ్యాహ్నభోజనం విషయంలో క్వాలిటీ సరిగా లేదని పేర్కొన్నారు విద్యార్థులకు కనీస స్కూల్ యూనిఫార్మ్ బుక్స్ అందించని స్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. విద్యార్థులకు తాగడానికి కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో కనీసం స్వీపర్ లేక స్కూల్ మొత్తం చెత్తాచెదారం తయారు కావడంతో ఉపాధ్యాయుల విద్యార్థులను బెదిరించి చెత్తను ఊపించడం కానీ స్టాఫ్ రూమ్ కార్యాలయంలో కూడా విద్యార్థులతో బెదిరించి క్లీన్ చేపించడం జరుగుతుందన్నారు .ఫిబ్రవరి నెల గడుస్తున్నా విద్యార్థులకు ఇంకా సగం పాఠాలు కాకపోవడం బాధాకరమన్నారు ఈ కార్యక్రమంలో మండల టౌన్ అధ్యక్షులు జావేద్, నాగరాజు, మక్బుద్ ,ఉమర్ ,నవీన్ ,మహేష్ ,శ్రీధర్, రాకేష్, చంటి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకి స్టడీ పాడ్స్, జాతీయ నాయకుల చిత్రపటాలు

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట మండలంలోని కక్కి రేణి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ ప్యాడ్స్ ను సోమనబోయిన కళమ్మ ఆదినారాయణ అందించగా, నడిగోటి గణేష్ జన్మదిన సందర్భంగా జాతీయ నాయకుల ఫోటోలు గురువారం పాఠశాల కోసం ప్రధానోపాధ్యాయులు ప్రద్యుమ్నా చారి కి అందించారు. పాఠశాల అభివృద్ధి కోసం వివిధ రకాలుగా దాతలు ముందుకు రావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ, రాజన్ బాబు, భద్రయ్య, సైదులు, రమేష్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, శ్రీమాన్, జయప్రకాష్, సైదులు తదితరులు ఉన్నారు.

ఎంపీటీసీ మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామ ఎంపీటీసీ, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వెల్లంకి సర్వేనిగూడెం గ్రామాలలో గురువారం అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ శాల్వా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనునిత్యం గ్రామ ప్రజల మధ్యలో ఉండి, ప్రజలకు అండగా ఉండి, ప్రజల కష్టాలను తీర్చే తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా గ్రామ ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని మహేందర్ రెడ్డి అభిమానులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేనిగూడెం సర్పంచ్ దర్నే రాణి, వెల్లంకి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎడ్ల సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అవనగంటి మహేష్, ఉపాధ్యక్షులు తలారి నర్సింహ, యూత్ అధ్యక్షులు పాశం సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నకరకంటి అశోక్, నకరకంటి రవీందర్, ఎడ్ల సుదర్శన్ రెడ్డి, కర్రె రమేష్, గోదుమల సోమప్ప, బుడ్డ భిక్షం, పున్న వెంకటేష్, కర్రె బాలయ్య, బండ్ల నాగేష్, వరికుప్పల కాశిరాములు, భాస్కర్, కరకంటి శ్రీశైలం, కాకి నర్సింహ,తదితకలెర పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఇటీవల మరణించిన రాంపల్లి వీరమల్లమ్మ ,పత్తి పోచమ్మ, లింగాల వెంకటమ్మ ,బర్ల నరసయ్య కుటుంబ సభ్యులను గురువారం గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రతి కుటుంబానికీ 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీచేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, బి ఆర్ఎస్ నాయకులు సొంటెం ప్రవీణ్ ,మిట్టపల్లి వీరస్వామి, బాసెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఈ నెల4న తాటిచెట్టుపై నుండి జారీ పడి ఉస్మానియాఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ (44) పరిస్థితి విషమించడంతో బుధవారం సాయంత్రం మృతిచెందాడు. మృతునికి కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూజారి కుమార్ సంతాపం ప్రకటించారు. కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.

అంతా అలర్ట్... రోజు ఇలా ఉంటే ఎంత బాగుండునో...



నవతెలంగాణ -రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లా కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఇతర ఉన్నతాధికారులు జిల్లాలో పర్యటించనున్నారన్న సమాచారంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ఒక్కసారిగా అందరూ అన్ని విభాగాల వారు అలర్ట్ అయ్యారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సానిటరీ సిబ్బంది, టెక్నీషియన్స్, సెక్యూరిటీ గార్డ్స్ అందరూ అన్ని విభాగాల వారు నీటుగా తయారై యూనిఫామ్ ధరించి పండగ వాతావరణంలా కనిపించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులు అన్నిచోట్ల, ఆసుపత్రి చుట్టుపక్కల పరిసరాలు అన్నింటిని పరిశు భ్రపరచారు. నిజంగా చెప్పాలంటే ఆసుపత్రి అంతా అత్యంత పరిశుభ్రంగా కనిపించింది. ఒక వార్డులో బాత్రూంలో వద్ద కొంత అపరిశుభ్రంగా ఉన్న అది కనిపించకుండా తెరలు కట్టారు. ఆస్పత్రి భవనం పైకి ఎక్కుతారని సిబ్బంది ఊహించలేదు. కానీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జాయింట్ కమిషనర్ కె.వి రమేష్ కుమార్ లు ఆసుపత్రి భవనం పైకెక్కి పరిశీలించారు. ఆకులు ఇతర చెత్తాచెదారంతో కొంతమేర అపరిశుభ్రంగా ఉంది. నీటి ట్యాంకులను పరిశీలించారు నీటి ట్యాంకులపై మూత లేకుండా ఉండడాన్ని గమనించి స్తుతి మెత్తగా హెచ్చరించారు. మూతలు పెట్టాలని బల్లులు, ఇతర క్రిమి కీటకాలు అందులోకి చేరుతాయని ఆయన తెలిపారు. కోతులు మూతలను తొలగిస్తున్నాయని, పైపులను విరిచేస్తున్నాయని అక్కడి అధికారులు, సిబ్బంది వారికి తెలిపారు. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రోజు ఇంత పరిశుభ్రంగా ఉంటే ఎంత బాగుండు అని ఆసుపత్రికి వచ్చిన రోగులు, సందర్శకులు తమ అభిప్రాయాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

దండం పెట్టి వేడుకుంటున్నా ఎంపీటీసీ రేహన్

నవతెలంగాణ -రామన్నపేట

అత్యంత నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేయాలని స్థానిక ఎంపీటీసీ ఎండి రిహాన్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ ను దండం పెట్టి వేడుకున్నారు. రోజుకు మూడు, నాలుగు వందల మంది రోగులు తమ ఆరోగ్య సమస్యలతో వస్తూ ఉంటారని వారికి సరైన వైద్యులు, వైద్య సిబ్బంది లేక సరైన వైద్యం అందడం లేదని, చాలినంత మంది వైద్యులను, సిబ్బందిని నియమించాలని, పాత పడిపోయిన భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఆయన సందర్భంగా వేడుకొన్నారు.

వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం

గిరిజన బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2023-24 విద్య సంవత్సరానికి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, బోయినపల్లి యందు వాటర్ స్పోర్ట్స్ అకాడమి ప్రారంభించారని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాయాకింగ్, కెనోయింగ్, సెయిలింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ యందు గిరిజన బాల బాలికలకు శిక్షణ ఇవ్వడము జరుగుతుందని, ఈ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30మీ. ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 800మీ. పరుగు పందెం పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా 5వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం యందు 10 మంది బాలికలకు, 10 మంది బాలురకు ప్రవేశాలు కల్పిస్తారు తెలిపారు.ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు 4వ తరగతి చదువుతూ ఆగస్టు 31నాటికి 09 నుండి 11సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలు రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు, బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈ నెల.24 లోగా జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయము, సూర్యాపేట యందు నిర్ణిత నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఇతర వివరాలకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, సూర్యాపేట యందు సంప్రదించలని కోరారు.

బస్సు కోసం రోడ్డును మరమ్మతు చేసిన సర్పంచ్ లక్ష్మీనర్సు

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట నుండి సిరిపురం గ్రామం మీదుగా చౌటుప్పల్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో మండలంలోని సిరిపురం గ్రామం మీదుగా చౌటుప్పల్ కు ఆర్టీసీ బస్సు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులుపడుతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు గుంతల్లో జెసిబి సహాయంతో మట్టి పోసి, డోజర్ సహాయంతో గుంతలన్నీ పూడ్చివేసి, ఆర్టీసీ డిఎం తో మాట్లాడి బస్సు రాకపోగలను పునరుద్ధరించారు. దీంతో బస్సు రాకపోకలు ప్రారంభమయ్యా యి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, బస్సు ఓనర్ ఎళ్ల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాకతీయుల కళా వైభవం నాగుల పహాడ్ శివాలయాలు

శతాబ్దాలు గడిచినా చెక్కు చెదరని శిల్పకళ

శివరాత్రి జాతరకు ఆలయాలు ముస్తాబు

మూడు రోజుల పాటు జరుగనున్న జాతర

కనువిందు చేయనున్న క్రీడా-సాంస్కృతిక కార్యమాలు



నవతెలంగాణ-పెన్ పహాడ్

కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నాగుల పహాడ్ శివాలయాలు నిలుస్తున్నాయి. శిల్పకళా విశిష్టతతో నిర్మితమైన ఈ ఆలయాలు మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామంలో ఉన్నాయి. ఈ ఆలయాలు రాజధానికి 140 , హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి పై గల సూర్యాపేట జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఈ ఆలయాల నిర్మాణంలోని చిత్ర కౌశలం, శిల్పకళా నైపుణ్యం ఓ మహా అద్భుతం. ఈ కాకతీయ శిల్పకళా చాతుర్యం ఇన్నేండ్లు గడిచినా, ఈ నాటికి చూపరులకు అమితానందాన్ని కలిగిస్తూంది. రామాయణ, మహా భారత ఘట్టాలు, నాట్య శాస్త్రమంతా మూర్తీ భవించినట్లుగా, స్థంబాలమీదా, కప్పులమీదా కనబడుతుంది. నల్లరాతి నాట్య కత్తెల వలే ఆ విగ్రహాల సొమ్ముల అలంకరణాలు, వాటి త్రిభంగీ నాట్య భంగిమలూ శిల్పకారుల్నే సమ్మోహితుల్ని చేస్తున్నాయి.

కళా వైభవానికి సజీవ సాక్ష్యం జంట ఆలయాలు

కాకతీయుల నాటి కళా వైభావానికి నాగులపహాడ్ దేవాలయాలు సజీవ సాక్ష్యం. నామేశ్వర, ఐతేశ్వర, కాటేశ్వర నామాలతో త్రికూటేశ్వర ఆలయంతో పాటు దేశంలోనే అతి తక్కువగా ఉన్న వీర భద్ర స్వామి ఆలయాలు జంటగా నాగులపహాడ్ గ్రామంలో మూసీ నది ఒడ్డున నిర్మింపబడ్డాయి.

శివరాత్రికి ముస్తాబు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాకతీయుల నాటి దేవాలయాలైన పిల్లలమర్రి, పాన గల్ ఛాయా సోమేశ్వర ఆలయాలకు దీటుగా మూసీ నది ఒడ్డున నిర్మితమైన నాగులపహాడ్ త్రికూటేశ్వర శివాలయాలకు భక్తుల రద్దీ నానాటికి పెరుగుతుంది. ఇప్పటికే మహాశివరాత్రిని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యుత్ దీప కాంతులతో దేవాలయాన్ని అందంగా ముస్తాబు చేశారు.

18 నుంచి ఉత్సవాలు ప్రారంభం

మహ శివరాత్రి రోజున ఉదయం 4 గంటలకు గణపతి హోమంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. తెల్లవారు జాము నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు భక్తులు స్వహస్తాలతో అభిషేకాలు, మధ్యాహ్నం గ్రామవీధిలలో పల్లకి సేవ, రాత్రి లింగోద్భవ కాలంలో రాత్రి 11.56 గంటలకు కళ్యాణం, బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం. గురువారం రథోత్సవం, స్వామి వారి ఊరేగింపు అనంతరం ఉత్సవాలు ముగియనున్నాయి.

కనువిందు చేయనున్న క్రీడా-సాంస్కృతిక కార్యమాలు

మహా శివరాత్రి సందర్భంగా ప్రతీ ఏటా ఈ ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు జరిగే జాతరలో జరిపే క్రీడా-సాంస్కృతిక పోటీలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి లో కబడ్డీ, కోలాటం ,నాటికలు వంటి పోటీలను నిర్వహకులు ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా కబడ్డీ, కోలాటం వంటి క్రీడలను 18వ తారీఖు నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

సమస్యల ఊబిలో నామాపురం ఉన్నత పాఠశాల

- మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ లేక తీవ్ర ఇబ్బందులు
- బస్సు సౌకర్యం లేక ఆలస్యంగా విద్యార్థులు
- స్కావెంజర్ లేక గ్రామపంచాయతీ కార్మికులే దిక్కు

నవతెలంగాణ-మర్రిగూడ

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని నామాపురం ఉన్నత పాఠశాల గత కొన్ని ఏండ్లుగా నిత్యం సమస్యల ఊబిలో ఉంది. ప్రస్తుతం ప్రైమరీ 61, హై స్కూల్ 82 రెండు పాఠశాలల కలిపి మొత్తం 143 మంది విద్యార్థులు, 13 మంది స్టాఫ్ కలిగిన పాఠశాల తవ్వే కొద్ది సమస్యలు బయటకు వస్తూనే ఉన్నాయి. ఇటు మర్రిగూడ మండలానికి అటు నూతనంగా ఏర్పడిన గట్టుపల్ మండలానికి మధ్యలో ఉండి సరైన రవాణా సౌకర్యాలు లేక విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు ఉదయం 9.30 గంటలకు రావలసిన బస్సు 10-10.30కు రావటం, కొంతమంది కాలినడకన రావడం మూలంగా విద్యార్థులు కొన్ని క్లాసులకు గైహాజరవుతున్నారు. పలుమార్లు సమస్యలను అధికారులకు, ప్రజాప్రతినిధులకు వివరించిన సమస్యలకు పరిష్కారం జరగట్లేదని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



స్కావెంజర్ లేక తీవ్ర ఇబ్బందులు

పాఠశాలలో మొదటి నుండి స్కావెంజర్ లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతానికి గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులతోనే పరిసరాల శుభ్రత జరుగుతున్నదని, కొన్నిసార్లు వారు ఉదయం వేళలో తప్ప మిగతా సమయాలలో అందుబాటులో ఉండటం లేదని, అలాంటప్పుడు ఉపాధ్యాయులు లేదా విద్యార్థులే కొన్ని పనులు చేసుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఆఫీస్ అవసరాలు, విద్యార్థులకు సంబంధించిన మంచినీటి అవసరాలు, తరగతి గదుల శుభ్రత, ఇతరత్రా విషయాలలో స్కావెంజర్ లేని మూలంగా సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.

మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ కరువు

ప్రైమరీ, ఉన్నత పాఠశాల ఒకే దగ్గర ఉండటం మూలంగా దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ పాఠశాల ఉంది. కొన్ని ఏండ్లుగా పూర్తిస్థాయిలో ప్రహరీ గోడ నిర్మాణం జరగలేదు. పాఠశాల రోడ్డుకు పక్కన ఉండటం మూలంగా గతంలో బాలురు కాలకృత్యాలు తీర్చుకోవడానికి బహిరంగ ప్రదేశాలకు వెళ్ళినప్పుడు చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరిగిన దాఖలాలు ఉన్నాయి. చుట్టూ ఇండ్లు ఉండడం మూలంగా బాలికలకు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని, గత్యంతరం లేని పరిస్థితిలో కొన్ని ఏండ్ల క్రితం శిధిలావస్థలకు చేరిన మరుగుదొడ్లలోనే బాలికలు కాల కృత్యాలు తీర్చుకుంటున్నారు. బాలురు బహిరంగ ప్రదేశాలకు వెళ్లవలసిన పరిస్థితి నెలకొన్నదని పేర్కొంటున్నారు. ఇది చాలనట్టు చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడంతో నిత్యం కుక్కల, పందుల బెడద, అధికంగా ఉన్నదని, కొన్నిసార్లు తరగతులు నిర్వహిస్తున్న సమయంలోను పందులు, కుక్కలు, ఇతర పెంపుడు జంతువులు తరగతి గదిలోకి వస్తున్నాయని వాపోతున్నారు.

నిధులు మంజూరైన పనులలో జాప్యం

సంవత్సరం క్రితం పాఠశాల అభివృద్ధికి మన ఊరు మన బడికి సంబంధించి నాన్ ఎన్ఆర్ఈజీఎస్ రూ.27 లక్షల 88,000 ఈజీఎస్ రూ.28 లక్షలు మొత్తం 55 లక్షల 88,000 రూపాయల నిధులు మంజరైన పనులలో జాప్యం జరుగుతుంది. పలుమార్లు స్కూల్ యాజమాన్యం ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుంది. గతంలో కూడా కొన్ని నిధులు పాఠశాలకు మంజూరై రిటర్న్ పోయిన దాఖలాలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని పాటశాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం

గురువారావు(ఎంఈఓ, మర్రిగూడ)



నామాపరం ఉన్నత పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాం. ఎన్ఆర్ఈజీఎస్ నిధులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి, నెక్స్ట్ అకాడమిక్ ఇయర్ ప్రారంభ నాటికి పూర్తి అయ్యేటట్టు చూస్తాను.

పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించాం

ఏ. ధనలక్ష్మి (పాఠశాల ప్రధానోపాధ్యాయులు)

నామాపురం ఉన్నత పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, అదనపు తరగతుల గురించి పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వివరించాం. త్వరలోనే పనులు మొదలు పెడతావని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు విడుదలైన పనులలో జాప్యం జరగడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం చర్య తీసుకొని సమస్యలు పరిష్కరించాలి



కంచుకట్ల సుభాష్ (బాలల హక్కుల ప్రజా ధ్వని రాష్ట్ర కార్యదర్శి)

ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే చర్య తీసుకొని పాఠశాల సమస్యలు పరిష్కరించాలి. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్ నిర్మించి విద్యార్థులకు ఎటువంటి సమస్యల రాకుండా చూసుకోవాలి.

సరైన సౌకర్యాలు కల్పించాలి

ఎస్. ప్రసాద్ (తొమ్మిదో తరగతి విద్యార్థి)



విద్యార్థులకు మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం లాంటి కనీస అవసరాలు కల్పించాలి. మరుగుదొడ్ల సమస్య వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ



గిరిజనుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సద్గురు సత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందువలన నియోజకవర్గానికి రూ. 3.60 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. లంబాడ జాతిలో పూజలు చేసే విధానాన్ని అమలులోకి తేవడంతో పాటు, గిరిజనుల జాతిని జాగృతం చేసిన మహనీయుడు సత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. ఈ సమావేశంలోఇన్‌చార్జి ఆర్డీఓ లీల, గిరిజన సంఘం అధ్యక్షుడు కేతవత్తు లక్ష్మణ్ నాయక్, చందర్, నేనావత్ శ్రీనునాయక్, పాపనాయక్, సర్దార్‌నాయక్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేదలకు వరం

కళ్యాణ లక్ష్మి పేదలకు వరమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 29 మందికి రూ .29 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను, చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, కుంభం శ్రీశైలం, కొండల్, గిరి, జగన్, బొడ్డుపల్లి కృష్ణ, శ్రీను, మురళి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఇందుర్తి శివయ్య జాతర

నవతెలంగాణ-మర్రిగూడ

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఇందుర్తి, మేటి చందాపురం గ్రామంలో 11వ శతాబ్దంలో వెలసిన శ్రీశ్రీశ్రీ శంభు లింగేశ్వర స్వామి జాతర శుక్రవారం ఉదయం గణపతి పూజతో మొదలైన ద్వాదశి జ్యోతిర్లింగాల పూజలు ఈనెల 18 శనివారం వరకు జరుగుతాయి. 18 శనివారం ఉదయం 11 గంటలకు స్వామి వారి కల్యాణం జరుగుతుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 7 గంటలకు బోనాలు, అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాలన్నింటినీ చైర్మెన్ కుంభం వెంకటరెడ్డి, శివాలయం టెంపుల్ సలహాదారులు చెరుకు లింగంగౌడ్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి బ్రహ్మోత్సవాలను తిలకిస్తారు.

రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆర్థిక సంవత్సరం 2022 23 కి సంబంధించి జిల్లాలోని వికలాంగులు రుణాల కోసం ఈనెల 16 నుండి 28 లోగా tsobmms. cgg. gov. in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ సుభద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెండవ రోజు దేహదారుఢ్య పరీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలను గురువారం రెండవ రోజు కొనసాగాయి. జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి డాక్టర్ పీ.శబరీష్ పర్యవేక్షణలో మొత్తం 1012 మంది అభ్యర్థులకుగాను, 797 అభ్యర్థులు హాజంయ్యారు. వీరిలో 327 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారు. 215 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

లెప్రసీ కాలనీలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ



శివరాత్రి పర్వదినం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు బూరెల ప్రభాకర్, కృష్ణమాచారి, దశరథ, బిక్షాల మహేష్, బడుగుల శ్రీనివాస్, తాజ్ బాబా, అమరేల్లి, సంధ్య సహకారంతో గురువారం నల్లగొండ పట్టణంలోని లెప్రసీ కాలనీలో బీద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గాదె నరసింహ మాట్లాడుతూ బీద కుటుంబాలను ఎల్లప్పుడు ఆదుకునేందుకు జనయేత్రి ఫౌండేషన్ ముందుంటుందన్నారు. దాదాపు 120 కుటుంబాలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్, గౌరవ సలహాదారులు జాజాల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల సందీప్, ఉపాధ్యక్షులు కంబాల శివలీల, కార్యవర్గ సభ్యులు కోమరాజు యాదగిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లు లేని వారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఈనెల 16 నుండి 23 వరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఎమ్మార్వోకు వినతి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మాడుగులపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో పని చేస్తున్న జర్నలిస్టులందిరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని గురువారం ఎంఆర్ఓ అర్చనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలో ఎక్కడ స్థలం ఉన్నా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని విలేకరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు వల్లపుదాసు రమేష్, షేక్ రసూల్, గంట రవి, చిట్యాల సైదులు, పొదిళ్ల నాగరాజు, దర్శనమ్ రాంబాబు, ఎల్లబోయిన సైదులు, దర్శనం శ్రీను, ఆంజనేయులు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్ హాల్లో వివిధ గ్రామాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబార్ దరఖాస్తులు చేసుకునేటప్పుడు ఏమైన ఇబ్బదులు అయినాయ అని లబ్ధిదారులకు అడిగి తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణా రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ జువాజీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, ఏంఆర్ఓ సైదులు, మార్కెట్ వైస్ చైర్మెన్ ఆడెపు రామలింగయ్య, కో ఆప్షన్ నెంబర్ బషీర్, సర్పంచులు మెండే విష్ణు ప్రియ సైదులు, కొండయ్య, చీనా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలోని కాల్వల పాలెం ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న పదహారు మంది విద్యార్థులకు ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు సంబంధించిన మూడువేయిల ఐదు వందల రూపాయల విలువగల మెటీరియల్ ఉచితంగా చిట్యాల గోపాల్ తన తల్లి దండ్రుల ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ సలహాదారుడు పోకల రాజు, గ్రామ సర్పంచ్ గడ్డమీద సైదులు హాజరై మాట్లాడారు. గ్రామంలో ఇలాంటి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోని ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు చిట్యాల గోపాల్, గ్రామ పెద్దలు కెసని పూర్ణయ్య, పాఠశాల టీచర్ జానయ్య, ప్రభాకర్, చిట్యాల వెంకటేష్, అంగన్వాడి టీచర్ కల్పన, చిట్యాల దానేలు, తల్లిదండ్రులు చిట్యాల రాములువెంకటమ్మ, తిరుగుడు హనుమంతు, కన్నబోయిన గోపి విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ పున ప్రతిష్ఠ మహోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ధ్వజస్తంభ పున ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేరువేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ కంచర్ల బ్రహ్మాచారి, ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



కల్యాణ తలంబ్రాల బియ్యం తయారి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

శ్రీరామనవమి రోజు భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో ఉపయోగించే తలంబ్రాలు, ఒడి బియ్యంలో కొన్నింటిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిట్యాలలో తయారు చేశారు. గురువారం చిట్యాలలోని శివాలయంలో సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మహిళలు వడ్లను చేతితో ఒలిచి తలంబ్రాలు తయారు చేశారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ బియ్యాన్ని భద్రాచలం పంపించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ తలంబ్రాల బియ్యాన్ని భద్రాచలంలో రాములవారి కళ్యాణానికి ఉపయోగించే బియ్యంతో కలిపి సీతారాములకు కళ్యాణ ఒడిబియ్యంగా ఉపయోగిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు, పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బెలిదే నర్మద, జిల్లా కార్యదర్శులు రంగా వెంకటేశ్వర్లు, బాదం బిక్షపతి, మండల యువజన సంగం కలకుంట్ల రవి పోలా నవీన్, వాసవి క్లబ్ మహిళ అధ్యక్ష కార్యదర్శులు వనమా హైమా, అరుంధతి, వనమా మౌనిక, కోశాధికారి పోల సరిత, కనకదుర్గ డైరెక్టర్ బుద్దా విమల, శీలా అనిత, శివకోటి లలిత, నాంపల్లి శారద, పోల సరోజ, నాంపల్లి యామని, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాలలో వెలుగులు

నవతెలంగాణ-చందంపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడుత కార్యక్రమం సర్వత్రా హర్షతిరేకాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కుంభం నరేష్ అన్నారు. గురువారం నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు పోగ్రామ్ డాక్టర్ ప్రజ్ఞసాగర్, సిబ్బంది, ఆశవర్కర్లు, బానుప్రకాష్, ఆదాం, అంజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేసేందుకు చిట్యాల మాజీ జెడ్పీటీసీ చేపూరి రవీందర్ గురువారం ఐదువేల రూపాయలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పల్లపు బుద్ధుడు, కూరెళ్ళ శ్రీనివాస్ ,మాస శ్రీనివాస్ కోళ్ల లింగస్వామి, గోశిక వెంకటేశం పల్లె వెంకన్న, జిట్ట కృష్ణ, విద్యా కమిటీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా వెంకటయ్య

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని ఆమనగలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా మద్దేబోయిన పెద్ద వెంకన్న ఎన్నికయ్యారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలలో వెంకన్న మూడు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కార్యదర్శిగా ఉత్తర్ల జానకి రాములు, ఉపాధ్యక్షుడిగా చెన్నబోయిన శ్రీను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సురేష్ తెలిపారు. అనంతరం పేరబోయిన ఆంజనేయులు, చింతకాయల వీరేందర్, మారి పెద్ది సైదమ్మ, వెంకటయ్య, నాగమ్మ తదితరులు డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడతామన్నారు.

పట్టాదారుకు తెలియకుండానే ధరణి రికార్డులో పట్టా మార్పిడి

- **నాకేమీ తెలియదు అంత కలెక్టర్ చేశారంటున్న తహసీల్దార్**
- **ధరణిలో ఫిర్యాదు చేసిన ఫిర్యాదు దారుకు తెలియకుండానే నివేదికలు**

నవతెలంగాణ-నాంపల్లి

పట్టాదారుకు తెలియకుండానే భూమిని ధరణి రికార్డుల నుండి తొలగించి వేరొకరికి పట్టా చేసిన ఘనత నాంపల్లి తహసీల్దార్ కార్యాలయం వారికే దక్కింది. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తుంగపాటి గౌరారం గ్రామానికి చెందిన బేగరి అలివేలు సర్వేనెంబర్ 154 లో తన భర్త మరణానంతరం ఎకరం 1200 గుంటల భూమి వారసత్వంగ పట్టాదారు పాస్ పుస్తకం పొందింది. ఆ భూమిని ఇటీవల రెవిన్యూ అధికారులు అలివేలుకు తెలియకుండానే ధరణి రికార్డుల నుండి భూమి పట్టాను తొలగించి నారిమల ఎలిశమ్మ అనే వ్యక్తికి పట్టా చేసి రెండు రోజుల వ్యవధిలోనే అనుముల మండలం కొత్త పంగవానికుంట గ్రామానికి చెందిన కత్తి ప్రభాకర్‌రెడ్డి అనే వ్యక్తికి కొనుగోలు ద్వారా పట్టా చేసినట్టు భూమిని కోల్పోయిన బాధితురాలు రైతు అలివేలు తెలిపారు. ఇదే సర్వే నెంబర్‌లో బేగరి చిన్న నరసింహ, బేగరి విజయ్‌కుమార్ అనే వ్యక్తుల భూములను ఎలాంటి కోర్టు స్టే ఆర్డర్ లేకపోయినా బ్లాక్‌లో పెట్టడం జరిగిందని తెలిపారు. బాధితులు ముగ్గురు తెలిపిన వివరాల ప్రకారం 60 ఏండ్ల క్రితం బేగరి వెంకయ్య అనే వ్యక్తి తుంగపాటి గౌరారం గ్రామం సర్వేనెంబర్ 154 లో ఎ 07.3100 గుంటల భూమిని కొనుగోలు చేసి అనుభవదారుగా, పట్టాదారుగా రికార్డులలో వచ్చింది. రికార్డుల్లో తప్పిదాలను ఆసరగా చేసుకొని దురాశ, దుర్బుద్ధితో కొందరు స్థానికుల సహకారంతో నారిమల్ల నరసింహ అనే వ్యక్తి ఈ భూమి తనకు చెందినదని తన తండ్రి ఎవరికి అమ్మలేదని 2006 సంవత్సరంలో దేవరకొండ మున్సిఫ్ సివిల్ కోర్టులో 2011 సంవత్సరంలో జిల్లా కోర్టులో కేసు వేసి ఓడిపోయారు. పిటిషన్ దారుకు రెండు కోర్టులలో వ్యతిరేకంగా తీర్పు రావడంతో ఆ తీర్పులను ఆధారంగా ఏజీపీ అభిప్రాయ లేఖను తీసుకొని ప్రస్తుత తహసీల్దార్ బేగరి వెంకయ్య వారసులైన విజయ్‌కుమార్, చిన్న నరసింహ, సర్వయ్యలకు తలా ఎకరం 12 గుంటలు భూమిని ధరణి ద్వారా పాస్ పుస్తకాలను 2020 సంవత్సరంలో ఇచ్చినట్టు తెలిపారు.



కోర్టులో తీర్పు వ్యతిరేకంగా వచ్చిన వారికి పట్టాలు

తన భర్త నుండి వారసత్వంగా వచ్చిన భూమి పట్టాదారు పాస్ పుస్తకాలను ఎందుకు రద్దు చేశారని తహసీల్దారును అలివేలు అడగగా మీకు కోర్టు నుండి భూమి ఇవ్వమని రాలేదని అందుకే రద్దు చేశామని అంటున్నారని వాపోయారు. అదేవిధంగా చిన్న నరసింహ, విజయ్‌కుమార్ ఈ సర్వే నెంబర్లలోని భూమిని కోర్టు కేసు పేరుతో బ్లాక్‌లో పెట్టి ఎలాంటి లావాదేవీలు జరగకుండా చేశారు. ఇద్దరి పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా రద్దు చేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నారని బాధితులు చెబుతున్నారు. వివాదాస్పద భూములు ఉంటే ఆ జాబితాలో ఉంచాలి కానీ కోర్టు తీర్పు వ్యతిరేకంగా వచ్చిన వారికి భూమిని పట్టా చేసి వెంటనే మరొకరికి పట్టా మార్పిడి చేయడం పట్ల తహసీల్దార్ తప్పిదం, దురుద్దేశం స్పష్టం అవుతుందని ఆరోపించారు. రెండు సంవత్సరాలు క్రితం పాస్ పుస్తకాలు ఇచ్చిన ఇదే తహసీల్దార్ ఇప్పుడు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కోర్టులు నారిమల్ల నరసింహకు ఆ భూమిపై ఎలాంటి హక్కులు లేవని అతని పిటిషన్‌ను కొట్టివేస్తూ కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఆ తీర్పులను కూడా దిక్కరిస్తూ అతని భార్య అయిన నారిమల్ల ఎలిశమ్మకు తన భూమిని అక్రమంగా పట్టా చేశారని ఆరోపించారు. తన ఇష్టానుసారంగా భూమి పట్టాలు చేయడం, తొలగించడం చేస్తూ ఎస్సీ రైతుల జీవితాలతో తహసిల్దార్ ఆటలు ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి పట్టాను తొలగించిన విషయమై ధరణిలో మిస్సింగ్ సర్వే నెంబర్ కింద ఫిర్యాదు తీసుకున్నప్పటికీ ఎటువంటి విచారణ జరపకుండానే విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చామని చెబుతున్నారని, రెవిన్యూ అధికారులు జిల్లా అధికారులకు తప్పుడు నివేదికలు ఇస్తు రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు.



నా ప్రమేయం ఏమీ లేదు

చిలుకూరి లాల్ లాల్ బహదూర్ (తహసీల్దార్ నాంపల్లి)

బేగరి అలివేలు పట్టాను ధరణి రికార్డుల నుండి తొలగించడంలో నా ప్రమేయం ఏమీ లేదు అంతా జిల్లా కలెక్టర్ చేశారు. ఆమె పట్టా పాస్ పుస్తకం తొలగింపులో జెడ్పీటీసీ ఒత్తిడి చేసి చేయించారు వెళ్లి ఆయన్ను అడగండి. ధరణి వెబ్‌సైట్‌లో తహసీల్దార్ ఎలాంటి మార్పులు, చేర్పులు చేయడానికి అధికారం లేదు. కావాలంటే కోర్టుకు వెళ్లి కోర్టు ఆర్డర్ తీసుకురండి. మళ్ళీ మీ పేరు మీదికి మార్పిస్తాను అని అవలీలగా, నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు.

పట్టాలు చేయమని చెప్పలేదు..

ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి (జెడ్పీటీసీ నాంపల్లి)

ఎవరి పట్టా భూములను తొలగించమని, పట్టాలు చేయమని చెప్పలేదు. ఏజీపీ అభిప్రాయ లేఖతో ఎలా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని మాత్రమే అడిగానని వివరణ ఇచ్చారు.



భిన్న భావజాలాల సంఘర్షణల వేదిక తరగతిగది

- **సాహిత్య అకాడమీ చైర్మెన్ గౌరీశంకర్**

నవతెలంగాణ-సూర్యాపేట

భిన్న భావజాలాల సంఘర్షణల వేదిక తరగతి గది అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. సూర్యపేట జిల్లా మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో భాగంగా "విజ్ఞానోత్సవ్" పేర నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను జూలూరు గౌరీశంకర్ ప్రారంభించి మాట్లాడారు. తరగతి గదిలోనే ప్రపంచం రూపకల్పన జరుగుతుందన్న కోఠారి చెప్పిన తాత్విక ఆలోచనలకు మంగళం పాడి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తేవటం విద్యారంగానికి ప్రమాద హెచ్చరికన్నారు. భిన్న భావజాలాల జ్ఞాన సంఘర్షణల వేదికగా నిలవాల్సిన తరగతి గది స్వేచ్ఛను హరించటం లౌకిక ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వాసాలను, నమ్మకాలను వ్యక్తిగతం చేసుకొని సైన్సును సామాజికం చేస్తున్న దేశాలే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. చైనా, అమెరికా, జపాన్, సింగపూర్, థాయిలాండ్ లాంటి దేశాలు అభివృద్ధి పథంలో దూసుకుపోవటానికి కారణం సైన్సును సామాజికం చేసుకుని ముందుకు సాగటమేనని తెలిపారు. పాఠశాల స్థాయిలో పిల్లల్లో వికసించే సైన్సుకు సంబంధించిన జ్ఞానమే భవిష్యత్తులో సైన్స్ పరిశోధనలకు పునాది అవుతుందన్నారు. పిల్లల్లో సైన్సుకు సంబంధించిన పరిజ్ఞానాన్ని అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు కృషి చేయవలసి ఉందని పేర్కొన్నారు. రాబోయే కాలాన్ని ప్రభావితం చేయటానికి ఈతరం శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అలవర్చుకుని శాస్త్రవేత్తలుగా ఎదగటానికి సైన్స్ ఫెయిర్ లు దోహదం చేస్తాయన్నారు. భారత జన విజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షులు, సామాజిక విశ్లేషకులు అందె సత్యం మాట్లాడుతూ చైనా అభివృద్ధిలో దూసుకుపోవటానికి భారత్ వెనుక పడటానికి కారణం చైనా సైన్సులో ముందుకు పోవటమేనన్నారు. అబ్దుల్ కలాం లాంటి వ్యక్తి అంతరిక్షంలో క్షిపణులు ప్రయోగించి గెలవడానికి కారణం చిన్నప్పుడు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నప్పుడు కలిగిన ఆలోచనలే పునాదులని గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సూర్యాపేట మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ శారద, కేఆర్ఆర్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సీనియర్ జర్నలిస్టు గంధం బంగారు, సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ అవార్డు గ్రహీత ఎండీ. జాఫర్, విద్యా కమిటీ చైర్మెన్ సైదులు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఓరుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.



హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-చండూరు

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు. గురువారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడారు. 2018 సాధారణ ఎన్నికల్లో ఏకకాలంలో రైతుల పంట రుణాలను లక్ష వరకు మాఫీ చేస్తానని చెప్పి విస్మరించిందన్నారు. సుమారు 20 వేల కోట్లకు పైగా రుణమాఫీకి నిధులు అవసరం కాగా కేవలం సుమారు 1100 వందల కోట్లు మాత్రమే విడుదల చేసి రైతుల పట్ల కేసీఆర్ ప్రభుత్యం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్రజల్ల లింగయ్య, ఎండీ. షరీఫ్, నాయకులు గంట అంజయ్య, బోడ బిక్షం, వలిగొండ మాధవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వేములపల్లి

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట పోస్టల్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కలకొండ అంజయ్య కుటుంబానికి 10 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 399 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి పది లక్షల రూపాయల అందజేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు పోస్టల్ డిపార్ట్మెంట్‌లో అనేక రకాల పథకాలను అమలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 నుంచి 5 రోజులపాటు పోస్టల్ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకులతో పోలిస్తే పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎక్కువ లబ్ధి పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, స్థానిక సర్పంచి చిర్ర మల్లయ్య యాదవ్, అసిస్టెంట్ పోస్టల్ ఆఫీసర్ నైముద్దీన్, ఎస్పీ ఏం. ప్రతాప్ సింగ్, ఐపీపీ చీఫ్ మేనేజర్ భాస్కర్ నాయక్, స్వాతి, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అంధత్వ నిర్మూళనే లక్ష్యం

నవతెలంగాణ-నకిరేకల్



సంపూర్ణ అంధత్వ నిర్మూళన ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని గొల్లగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు.

ఎల్ఓసీ పంపిణీ

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామానికి చెందిన మిర్యాల శ్రీధర్‌కు అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ.2.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక విద్యతోనే అభివృద్ధి

- జడ్పీ చైర్మెన్ బందనరెందర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్ పల్లి



పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక విద్య పై అవగాహన పెంచే విధంగా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తేనే అభివృద్ధి చెందుతారని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలో, ప్రాథమిక పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రమును పరిశీలించారు. .

తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2022-23 ప్రశంస పత్రాలు అందజేత

తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2022- 23 కార్యక్రమములో భాగంగా ఆన్లైన్లో ప్రతిభ కనబరిచిన పాఠశాల , విద్యార్థులకు ఉపాధ్యాయులకుప్రశంస పత్రములను జడ్పీ చైర్మన్ బండ నరెందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు. మారోజు ఉమా ను అభినందించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ ఈద మాధవీ నరసింహ, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, బి.ఆర్.ఎస్ మండల పార్టీ ప్రచార కార్యదర్శి బాషపాక రవికుమార్, డెంకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణ ప్రజలు గత ఆరు నెలల నుండి దూళి, దుమ్ముకు అనారోగ్యానికి గురవుతున్నారని, అధికారులు రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం యాసంగి సీజన్ ముగిసిన నల్గొండ జిల్లాలో కొంతమంది రైతులకు పదో విడత రైతుబంధు పెట్టుబడి సాయం ఇంకా అందలేదని ప్రభుత్వం స్పందించి వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌లో తవ్వే కొద్ది సమస్యలు వెలుగు చూస్తున్నాయని భూవిస్తీర్ణములో మార్పులకు అవకాశం లేకపోవడం, కొత్త పహాని అందుబాటులో ఉండడం లేదని ధరణిలోని సమస్యలనువెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో నల్లగొండ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థులను నిలబెట్టాలని జిల్లా కమిటీ తీర్మానం చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మారేబోయిన శ్రీధర్, ఉపాధ్యక్షులు సాతీరు యాదయ్య, కార్యదర్శి పులి పాపయ్య, వై పాపిరెడ్డి, కిరణ్ కుమార్, విద్యార్థి జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరావత్ వీర నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

దున్న ఇద్దాసు సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ సాహిత్యాన్ని, సంస్కృతిని సుసంపన్నం చేసిన మహనీయలు దున్న ఇద్దాసు అని బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గర్లపాటి శేఖర్ మాదిగ అన్నారు. గురువారం మండలంలోని చింతపల్లి గ్రామంలోదున్న ఇద్దాదాసు ఆరాదనోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి మహిళల కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ తొలి దళిత కవిగా వక్తగా శివభక్తుడిగా అచెంచల సేవలు అందించారని కొనియాడారు. దున్న ఇద్దాసు తనకు జన్మనిచ్చిన చింతపల్లి గ్రామంలో జీవసమాది అయ్యారని అప్పటి నుంచి జయంతి రోజున కబడ్డీ, జాతీయ స్థాయి ఎడ్ల పందాలు అంగ రంగ వైభవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని గొల్లగూడెం గ్రామంలో గురువారం ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒగోడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యోగశ్వి, హెచ్ఈఓలు రాపోలు రవి, నరసింహ చారి, పంచాయతీ కార్యదర్శి కోటమ్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్‌కు యువకుడు యత్నం

- పట్టుకోని దేహశుద్ధి చేసిన స్థానికులు
- పోలీసులకు అప్పగింత

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ వర్డ్ అండ్ డేడ్ పాఠశాల ఎదుట ఓ వృద్ధురాలు మెడ నుంచి బంగారం గొలుసును స్నాచింగ్‌కు యువకుడు ప్రయత్నించగా స్థానికులు గమనించి ఆ యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన గురువారం జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్‌కు చెందిన వృద్ధురాలు మేకల లీలమ్మ తన ఇంటి నుంచి బయటికి వెళ్లి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని యువకుడు ఆ వృద్ధురాలు మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కునేందుకు ప్రయత్నించగా ఆ వృద్ధురాలు గొలుసులు గట్టిగా పట్టుకొని కేకలు వేసింది. కేకలు విన్న స్థానికులు వెంటనే ఆ యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం ఆ యువకుడిని పోలీసులు విచారిస్తున్నారు. ఆ యువకుడు పొంతన లేని సమాచారం చెబుతున్నాడని పేరు కూడా మార్చి మార్చి చెబుతున్నాడని తెలిసింది.

కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా స్థానిక చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గురువారం శివాలయంలో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చాలని ఆకాంక్షిస్తూ స్థానిక కౌన్సిలర్ కోడి వెంకన్న, టౌన్ అధ్యక్షులు బూతురాజు దశరథ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములకు బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు భూతరాజు దశరథ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు మోగుదాల వెంకన్న, పున్న సైదులు, భూతరాజు గిరి, అయితేగోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



చండూరు శాఖా గ్రంథాలయాన్ని సందర్శించిన

నవతెలంగాణ-చండూరు

చండూరు శాఖా గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి సందర్శించారు. ఈ సదర్భంగా ఆయనను గ్రంథాలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బీ.బాలమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారియాకూబ్, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 454 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 454 మంది విద్యార్థులు గెర్హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుండి 12 వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలో జనరల్ విద్యార్థులు 76, ఒకేషనల్ విద్యార్థులు 209 మొత్తం 285 మంది విద్యార్థులు గైర్హాజరవ్వగా మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ 58 మంది, ఒకేషనల్ 111 మంది మొత్తం 169 మంది విద్యార్థులు గైరుహాజరయ్యారు.



ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులుగా అంబటి నాగయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఐఎన్‌టీయూసీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా అంబటి నాగయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఆ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగన్న గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్‌లు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులను ఏకం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వివరించి చైతన్య పరచాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, ఎన్ఎస్పీ ఐఎన్టీయూసీ అధ్యక్షులు వీ.వెంకన్న, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల శ్రీనివాస్, నకిరేకంటి కిరణ్ కుమార్, గురువయ్య, రాము, చాంద్ పాషా, లక్ష్మయ్య శ్రీనివాస్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సినీ ఫక్కీలో గంజాయి స్మగ్లింగ్

- భారీగా గంజాయి పట్టివేత..
- పోలీసుల అదుపులో స్మగ్లర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ పోలీసులకు విశ్వానీయ సమాచారం మేరకు వెర్నా కారును సినీ ఫక్కీలో పోలీసులు సుమారు 20 కిలోమీటర్ల దూరం వెంబడించి చాకచక్యంగా స్మగ్లర్లను పోలీసులు అదుపులో తీసుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న స్మగ్లర్ తప్పించుకోవడానికి ప్రయత్నించగా కాలుకు తీవ్రమైన గాయమైనట్లు సమాచారం. గాయమైన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం నాగార్జున సాగర్ కమలా నెహ్రు దవాఖానకు తరలించినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణకు వెర్నా కారులో సుమారు 200 ప్యాకెట్లు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



విద్యార్థులకు భవిష్యత్తును చూపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

నవతెలంగాణ-మునుగోడు

విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాలలో బంగారి భవిష్యత్తు చూపించేందుకు ఉపాధ్యాయులు పోషించే పాత్ర కీలకం అని కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి సంధ్యారాణి అన్నారు గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వపరిపాలన దినోత్సవం, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యతలు తెలియాలని అన్నారు .విద్యార్థులు చిన్న వయసు నుండే పట్టుదలతో లక్ష్యాన్ని పెట్టుకొని చదివి లక్ష్య సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు . ఏడాది పదవ తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించడంతోపాటు అత్యధిక మంది విద్యార్థులు టెన్ బై టెన్ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు . జిల్లా కలెక్టర్ గా ఎం శ్వేత , డీఈవోగా శ్రీజ, జీసీఈఓగా శృతి, ఎంఈఓగా ఆర్.స్రవంతి, కస్తూర్బా ప్రత్యేక అధికారిగా బీ. శృతి బాధ్యతలు నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలు స్వీకరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు . ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు ధనమ్మ, ఏం. వసంత, సిహెచ్.రజిత ,స్వాతి ,రేణుక మయూరి, రాధా, భాగ్యమ్మ లక్ష్మి ,గీత, రమణ, స్వప్న కుమారి, భువనేశ్వరి తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు తపస్విని

నవతెలంగాణ-నాగార్జునసాగర్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ల స్థాయి మహిళా చెస్ పోటీలల్లో నాగార్జునసాగర్ పైలాన్ కాలానికి చెందిన డీఏవీ విద్యార్థి సీహెచ్.తపస్విని 5 వ తరగతి విజేతగా నిలిచింది. 17వ తేదీన ఎల్బీ స్టేడియం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సాయి చెస్ పోటీలలో పాల్గొననున్నది. ఎంపికైన విద్యార్థిని టీఎస్ జన్ కో సీఈవీ మంగేష్ కుమార్, ఎస్ఈ బీ.రఘురాం, సివిల్ ఎస్ఈ రామ కృష్ణ, డీఏవీ-ఏ.ఆర్.ఓ జీవి ఆర్ కె ప్రసాద్,పాఠశాల ప్రిన్సిపల్ ఎ. భార్గవ, పీఈటీ ఎ. సాయికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.